# వాస్తవం

డెయిలీ.కామ్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

ఆదివారం 17.05.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)



**జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం**

Red 914/2015

జర్నలిస్ట్స్ సంక్షేమమే పరమావధిగా
జర్నలిస్ట్స్ హక్కుల కోసం....
వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...

సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110


## ధర్మేంద్ర ప్రధాన్‌ను తొలగించండి

**నీట్ ప్రశ్నాపత్రం లీక్‌పై రాహుల్ డిమాండ్**

**ప్రశ్నాపత్రాల లీకేజీతో 22 లక్షల మంది నీట్ విద్యార్థులకు నష్టం**

**అయినప్పటికీ ప్రధాని దీనిపై పెదవి విప్పడం లేదు**




సంచలనం సృష్టించిన 'నీట్' ప్రశ్నాపత్రం లీక్‌కు సంబంధించి కేంద్రంపై లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ శనివారం నాడు విమర్శలు కొనసాగించారు. తక్షణం కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్ట్ పెట్టారు. ప్రశ్నాపత్రాల లీకేజీతో 22 లక్షల మంది నీట్ విద్యార్థులు నష్టపోయారని, అయినప్పటికీ ప్రధాని దీనిపై పెదవి విప్పడం లేదని విమర్శించారు. ధర్మేంద్ర ప్రధాన్‌ను తక్షణం తొలగిస్తారా స్వయంగా ప్రధానమంత్రే ఇందుకు బాధ్యత వహిస్తారా? అని ప్రశ్నించారు.



## పోక్సో కేసులో పోలీసుల ఎదుట లొంగిపోయిన బండి భగీరథ్

**హైదరాబాద్:మే 16** పోక్సో కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న బండి సాయి భగీరథ్ ఎట్టకేలకు పోలీ సుల ఎదుట లొంగిపోయారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ తన కుమారుడు భగీరథ్‌ను అడ్వకేట్ల సమక్షంలో పోలీసులకు అప్పగించారు. చట్టం మీద గౌరవంతోనే భగీరథ్‌ను పోలీసులకు అప్పగిం చినట్లు ఆయన పేర్కొన్నారు. చట్టం ముందు అందరూ సమానమే.. చట్టానికి అందరూ లోబడి ఉండాల్సిందే అని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు.







# సీబీఎస్ఈలో త్రిభాషా విధానం

**9వ తరగతికి తప్పనిసరి..**

**జూలై 1 నుంచి అమలు**




సీబీఎస్ఈ విద్యా విధానంలో భాషా విభాగానికి సంబంధించి కీలక మార్పులు జరగనున్నాయి. సీబీఎస్ఈ త్రిభాషా విధానాన్ని అమలు చేయనుంది. దీనిలో భాగంగా ఈ ఏడాది తొమ్మిదవ తరగతి విద్యార్థులకు త్రిభాష తప్పనిసరి చేయనుంది. అంటే, ఇకపై విద్యార్థులు మూడు భాషలు నేర్చుకోవాలి. అందులో రెండు భారతీయ భాషలు తప్పనిసరిగా చదువుకోవాల్సిందే. వచ్చే జూలై 1వ తేదీ నుంచి ఈ నిర్ణయం అమలుకానుంది.

## ఇంటి అద్దె చెల్లించలేక..

**భార్య, కుమార్తెపై అత్యాచారానికి యజమానితో వ్యక్తి ఒప్పందం**

**అహ్మదాబాద్:** ఆర్థిక ఇబ్బందుల వల్ల ఒక వ్యక్తి ఇంటి కిరాయి చెల్లించలేకపోయాడు. అద్దె బకాయిలు పేరుకుపోవడంతో వాటి మాఫీ కోసం ఇంటి యజమానితో ఒప్పందం చేసుకున్నాడు. తన భార్య, కుమార్తెపై ఇంటి ఓనర్ అత్యాచారానికి అతడు అనుమతించాడు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు, ఆ వ్యక్తితో పాటు ఇంటి యజమానిని అరెస్ట్ చేశారు. గుజరాత్‌లోని సురేంద్రనగర్‌కు చెందిన ఒక కుటుంబం జీవనోపాధి కోసం ఆరు నెలల కిందట మోర్బికి వలస వచ్చింది. నెలకు రూ. 2,000 కిరాయికి ఒక అద్దె ఇంట్లో వారు నివసిస్తున్నారు.కాగా, ఆర్థిక ఇబ్బందుల వల్ల ఆ వ్యక్తి నాలుగు నెలలుగా ఇంటి కిరాయి చెల్లించలేదు. దీంతో అద్దె బకాయిలు పెరిగిపోయాయి. ఈ నేపథ్యంలో ఇంటి కిరాయి బకాయిల మాఫీ కోసం ఓనర్‌తో అతడు ఒప్పందం చేసుకున్నాడు. తన భార్య, మైనర్ కుమార్తెపై అత్యాచారం చేసేందుకు ఇంటి యజమానికి అనుమతి ఇచ్చాడు. ఈ నేపథ్యంలో ఆ మహిళ, ఆమె కుమార్తెపై ఆ ఇంటి ఓనర్ పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడు. మరోవైపు ఆ వ్యక్తి భార్య తల్లికి ఈ విషయం తెలిసింది. దీంతో మోర్బి పోలీస్ స్టేషన్‌లో ఆమె ఫిర్యాదు చేసింది. ఈ నేపథ్యంలో పోక్సో చట్టంతో సహా పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు



నమోదు చేశారు. ఆ వ్యక్తిని, ఇంటి ఓనర్‌ను అరెస్ట్ చేశారు. ఈ నేరంలో ప్రమేయం ఉన్న మరో వ్యక్తి పరారీలో ఉన్నట్లు పోలీస్ అధికారి తెలిపారు. అతడి కోసం వెతుకుతున్నట్లు వెల్లడించారు.

## మే 26న కేరళను తాకనున్న రుతుపవనాలు

**విశాఖపట్నం, మే 16 :** దేశవ్యాప్తంగా రైతులు ఎదురుచూస్తున్న నైరుతి రుతు పవనాల రాకపై వాతావరణ శాఖ కీలక ప్రకటన చేసింది. సాధారణంగా మే 26 ప్రాంతంలో కేరళను తాకే నైరుతి రుతుపవనాలు ఈసారి నాలుగు రోజుల ముందుగానో లేదా నాలుగు రోజుల ఆలస్యంగానో కేరళలో ప్రవేశించే అవకాశముందని ఐఎండీ అధికారులు తెలిపారు. ఇప్పటికే రుతుపవనాలు అండమాన్ ప్రాంతంలోకి ప్రవేశించగా, క్రమంగా మరిన్ని ప్రాంతాలకు విస్తరించే పరిస్థితులు కనిపిస్తున్నాయని పేర్కొన్నారు.వచ్చే మూడు నుంచి నాలుగు రోజుల్లో ఆగ్నేయ అరేబియా సముద్రం, నైరుతి-ఆగ్నేయ బంగాళాఖాతం, అండమాన్ దీవులు, అండమాన్ సముద్ర ప్రాంతాల్లో నైరుతి



రుతుపవనాలు మరింత బలపడే అవకాశముందని వాతావరణ శాఖ వెల్లడించింది. అలాగే తూర్పు మధ్య బంగాళాఖాతంలోని కొన్ని ప్రాంతాల్లోకి కూడా రుతుపవనాలు విస్తరించే సూచనలు ఉన్నట్లు తెలిపింది. ఇక మరోవైపు పశ్చిమ, మధ్య బంగాళా ఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం ప్రభావం కొనసాగుతూనే ఉంది. దీనికి తోడు ఉత్తర తమిళనాడు ప్రాంతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడటం వల్ల అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

# రసాయనాలు వద్దు, సేంద్రియమే ముద్దు

**రైతులకు ఇందారం సర్పంచ్ ఫయాజ్ పిలుపు**

**వాస్తవం : జైపూర్**



రైతులు రసాయనిక ఎరువులు, పురుగు మందుల వాడకం తగ్గించి సేంద్రియ వ్యవసాయం వైపు మొగ్గుచూపాలని, తద్వారా భూసారాన్ని కాపాడుకోవచ్చని ఇందారం గ్రామ సర్పంచ్ మహమ్మద్ ఫయాజ్, ఉప సర్పంచ్ ఎల్కటూరి శివ పిలుపునిచ్చారు. ఇందారం రైతు వేదిక వద్ద 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వ్యవసాయ శాస్త్రవేత్త స్రవంతి రైతులకు సేంద్రియ సాగులో మెళకువలు, చీడపీడల నివారణ, నేల పరీక్షల ప్రాముఖ్యతపై విలువైన సలహాలు, సూచనలు అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఫయాజ్ మాట్లాడుతూ, "అధిక దిగుబడి కోసం విచ్చలవిడిగా రసాయనాలు వాడి భూమిని నిస్సారంగా మార్చవద్దు. మన తాత ముత్తాతల సేంద్రియ పద్ధతులను అనుసరిస్తే ఆరోగ్యకరమైన పంటలతో పాటు భూమాతను కాపాడిన వాళ్లమవుతాం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారిణి ప్రణీత, గ్రామ రైతులు, వ్యవసాయ శాఖ అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బండి భగీరథను వెంటనే అరెస్టు చేయాలి

**- బాధితురాలికి న్యాయం చేయాలని ఏఐఎస్ఏ డిమాండ్**

**వాస్తవం : కాటారం**



కాటారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఏఐఎస్ఏ విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి బి. సుజాత, జిల్లా అధ్యక్షురాలు బుర్ర స్వాతి మాట్లాడుతూ– బండి భగీరథను వెంటనే అరెస్టు చేసి బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కేసు నమోదై ఎన్నో రోజులు గడిచినా నిందితుడిని పట్టుకోకపోవడం పోలీసుల నిర్లక్ష్య వైఖరిని సూచిస్తోందని ఆరోపించారు. గతంలో ఇలాంటి ఘటనలపై పోలీసులు వేగంగా స్పందించారని, ఇప్పుడు మాత్రం ఆలస్యం జరుగుతోందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి నిందితుడిని చట్టానికి అప్పగించేలా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. బాధితురాలిని ఇబ్బంది పెట్టేలా సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరగడం ఆవేదన కలిగిస్తోందన్నారు. చట్టం ముందు అందరూ సమానమే అన్న నమ్మకాన్ని ప్రభుత్వం నిలబెట్టాలని డిమాండ్ చేశారు.

జెఎస్ఎస్

# రాష్ట్ర సదస్సుకు తరలిరండి

**-నేడు హనుమకొండలో జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం (జెఎస్ఎస్) రాష్ట్ర ప్రథమ సదస్సు**

**-జర్నలిస్టులు ఐక్యతతో హక్కులు సాధించుకోవాలి**

**-జెఎస్ఎస్ సీనియర్ నేత సిలువేరు శ్రీనివాస్**

**వాస్తవం : వరంగల్ ప్రతినిధి :**

జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం (జెఎస్ఎస్) వ్యవస్థాపకులు శ్రీనివాస్, జాతీయ అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి ఆదేశానుసారం రాష్ట్ర అధ్యక్షులు తక్కల్లపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కానుగంటి రాజు ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రథమ సదస్సు ఈ రోజు అనగా తేది: 17.05.2026 ఆదివారం ఉదయం 10 గంటలకు హనుమకొండ ప్రెస్ క్లబ్ ప్రక్కన ఆదర్శ లా కాలేజీలో జరగనుంది. ఈ సందర్భంగా (జెఎస్ఎస్) వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి, జనోదయ వరంగల్ జిల్లా ప్రతినిధి సిలువేరు శ్రీనివాస్ మాట్లాడుతూ.. వర్కింగ్ జర్నలిస్టులు ప్రస్తుతం తీవ్ర సంక్షోభంలో ఉన్నారని తెలిపారు. ఆరోగ్య, ప్రమాద బీమా లేదు. ఫీల్డ్‌లో ప్రమాదం జరిగితే ఆదుకునే వారు లేరు. మండల స్థాయి రిపోర్టర్లకు గుర్తింపు కార్డులు రావడం లేదు. ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్రూం ఇళ్ల హామీలు కాగితాలకే పరిమితం. ఇలా ఎన్నో సమస్యలపై సతమతమవుతున్న జర్నలిస్టుల సమస్యలపై సదస్సులో చర్చించి ప్రభుత్వానికి తీర్మానం పంపించడం జరుగుతుందని, (జెఎస్ఎస్) పోరాట

JSS JOURNALISTS SANKSHEMA SANGAM
TELANGANA ANDHRAPRADESH TRADE UNION

కార్యాచరణ ప్రకటించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ సదస్సులో జాతీయ అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి ఆదేశానుసారం రాష్ట్ర



కార్యవర్గం, ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గం, ఇతర జిల్లాల కార్యవర్గాలను కూడా ప్రకటించడం జరుగుతుందని అన్నారు. జర్నలిస్టుల ఐక్యతతోనే హక్కులు సాధించుకోగల మని, వరంగల్ జిల్లాలోని పాత్రికేయ మిత్రులు, మేధావులు, నాయకులు అధిక సంఖ్యలో సదస్సుకు హాజరుకా వాలని సిలువేరు శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. మరిన్ని వివరాలకు జాతీయ అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి 9618616110 నంబర్‌ను సంప్ర దించాలని కోరారు.

# చికిత్స కోసం ఎల్ఓసీ మంజూరు

**వాస్తవం : చెన్నూర్ ఆర్సీ**



కోటపల్లి మండలం వెంచపల్లి గ్రామానికి చెందిన దూపం కార్తీక్ కరీంనగర్‌లో రోడ్ ప్రమాదంలో గాయపడ్డారు. హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్సపొందుతున్నారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షులు కుర్మా రాజమల్లగౌడ్, వెంచపల్లి సర్పంచ్ పదాల రవళి సతీష్, జనగామ సర్పంచ్ పద్మ తిరుపతి మంత్రి వివేక్ వెంకటస్వామి దృష్టికి తీసుక వెల్లగానే వెంటనే స్పందించి రూ 2,50,000 రెండు లక్షల యాభై వేల ఎల్ ఓ సి చెక్కును మంజూరు చేశారు. సాయం అందించిన మంత్రికి బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

**ఉపాధి హామీ పనుల్లో**

# సౌకర్యాల కొరత



**వాస్తవం : కాటారం**

కాటారం మండలంలో జరుగుతున్న జాతీయ ఉపాధి హామీ పనులను టీపీసీసీ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు ఆంగోతు సుగుణ, కాటారం ఏఎంసీ చైర్‌పర్సన్ పంతకాని తిరుమల సందర్శించి పనుల తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలను అడిగి వారి సమస్యలను తెలుసుకున్నారు. పనుల వద్ద నీడ, ఫస్ట్ ఎయిడ్ బాక్స్ వంటి కనీస వసతులు కల్పించడం లేదని కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు. మండుటెండల్లో పనిచేస్తున్న తమకు తగిన సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. వెంటనే స్పందించిన ఆంగోతు సుగుణ, తిరుమల మండల ఏపీఓ వెంకన్నకు ఫోన్ చేసి కూలీల సమస్యలను వివరించి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ– కేంద్ర ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. ఉపాధి హామీ చట్టం ద్వారా గ్రామీణ పేదలకు కల్పించిన ఉపాధి హక్కును బలహీనపరిచే విధంగా చర్యలు జరుగుతున్నాయని విమర్శించారు. పనుల వద్ద కూలీలకు కనీస వసతులు కల్పించకపోవడం దురదృష్టకరమన్నారు.

# రాత్రిపూట బయట పడుకోవద్దు

**వాస్తవం : మద్దూరు**



మండలంలోని రేబర్తి గ్రామంలో ఇటీవల పెరుగుతున్న దొంగతనాల నేపథ్యంలో గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని మద్దూరు ఎస్సై అసిఫ్ గ్రామస్తులకు సూచించారు. గ్రామంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పలు సూచనలు చేశారు. రాత్రి పూట బయట పడుకోవద్దు ఇళ్లలోనే భద్రంగా నిద్రించాలి. కొత్త వ్యక్తులు, అనుమానితులు గ్రామంలో కనిపిస్తే వెంటనే పోలీసులకు ఫోన్ చేసి సమాచారం అందించాలి. ప్రతి ఇంటికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే నేరాల నియంత్రణకు దోహదపడుతుందని తెలిపారు. గ్రామస్తుల భద్రత దృష్ట్యా అందరూ సహకరించాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలపై సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని అధికారులు హామీ ఇచ్చారు. అత్యవసర సమయంలో డయల్ 100కు ఫోన్ చేయాలని సూచించారు.

# శ్మశాన వాటికల్లో సౌకర్యాలు కల్పించండి

**ఎన్పీడీసీఎల్ ఎస్ఈకి వినతి**

**వాస్తవం : ఎల్లారెడ్డిపేట**

ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని కిషాన్ దాస్ పేటలో సుమారు 600లకు పైగా కుటుంబాలకు అవసరమయ్యేలా నిర్మించిన శ్మశాన వాటికతో పాటు పద్మశాలి సంఘ శ్మశాన వాటికకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరుతూ ఎల్లారెడ్డిపేట మాజీ ఎంపిటిసి ఒగ్గు బాలరాజు యాదవ్, పద్మశాలి సంఘం అధ్యక్షులు వనం రమేష్ సిరిసిల్లలోని ఎన్పీడీసీఎల్ కార్యాలయంలో ఎస్ ఈ వేణుమాదవ్‌కి వినతి పత్రం అందజేశారు. రాత్రిపూట ఎవరైనా చనిపోతే సెల్ ఫోన్ వెలుతురుల మధ్య అంత్యక్రియలు నిర్వ హించాల్సిన పరిస్థితి ఏర్పడుతుం దని కాబట్టి వెంటనే ఎన్పీడీసీఎల్ తరఫున రెండు శ్మశాన వాటిక లకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని ఎస్ఈ వేణు మాధవ్‌కి వినతి పత్రం అందజేశారు. ఎస్ ఈ స్పందిస్తూ అతి త్వరలోనే రెండు శ్మశాన వాటికలకు విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. దీంతో ఒగ్గు బాలరాజు యాదవ్, వనం రమేష్ ఎస్



పి డీసీఎల్ అధికారులకు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఉద్యమకారులకు జీవో-679

**సీఎం రేవంత్‌కు పాలాభిషేకం**
**-పోచమ్మమైదాన్‌లో తెలంగాణ ఉద్యమకారుల కృతజ్ఞతా సభ**

**వాస్తవం : వరంగల్ ప్రతినిధి:**

తెలంగాణ ఉద్యమకారుల కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి జీవో నెంబర్ 679 విడుదల చేసిన సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని పోచమ్మమైదాన్ జంక్షన్‌లో తెలంగాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, కొండా దంపతులకు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపా రు. తెలంగాణ ఉద్యమకారుడు యెలు గంసత్యనారాయణ నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. ఉద్యమకారుల చిరకాల వాంఛ నెరవేరడంతో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి, కొండా దంపతులకు



పాలాభిషేకం చేసి సంబ రాలు జరుపుకున్నారు.ఈ కార్యక్ర మంలో సామంతుల శ్రీనివాస్, కొక్కుల సతీష్, మోతిలాల్ నాయక్, పగడాల సతీష్, అచ్చ వినోద్, దౌడు విజయ రావ్, సిలువేరు నగేష్, గణిపాక క్రాంతి, సంగరబోయిన చందర్, కల కోట భాస్కర చారి, గోల్కొండ ఉపేం ద్ర, మైస మొగిలి, ఎండి రహీమ్, కొలిపాక శ్రీనాథ్ తదితరులు పాల్గొ న్నారు. జీవో-679తో ఉద్యమకారులకు న్యాయం జరుగుతుందని, ప్రభుత్వ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరుల కుటుంబాలకు, ఉద్యమ కారులకు ప్రభుత్వం అండగా నిలిచిందని వారు అన్నారు.

# సీబీఎస్ఈలో త్రిభాషా విధానం

**9వ తరగతికి తప్పనిసరి..**
**జూలై 1 నుంచి అమలు**



సీబీఎస్ఈ విద్యా విధానంలో భాషా విభాగానికి సంబంధించి కీలక మార్పులు జరగనున్నాయి. సీబీఎస్ఈ త్రిభాషా విధానాన్ని అమలు చేయనుంది. దీనిలో భాగంగా ఈ ఏడాది తొమ్మిదవ తరగతి విద్యార్థులకు త్రిభాష తప్పనిసరి చేయనుంది. అంటే, ఇకపై విద్యార్థులు మూడు భాషలు నేర్చుకోవాలి. అందులో రెండు భారతీయ భాషలు తప్పనిసరిగా చదువుకోవాల్సిందే. వచ్చే జూలై 1వ తేదీ నుంచి ఈ నిర్ణయం అమలుకానుంది. సీబీఎస్ఈ బోధించే అన్ని విద్యాసంస్థల్లో ఈ విధానం అమలుకానుంది. అయితే, పదో తరగతికి మాత్రం ప్రస్తుతానికి త్రిభాషా విధానాన్ని అమలు చేయడం లేదు. వచ్చే ఏడాది నుంచి పదో తరగతికి త్రిభాషా విధానం అమలవుతుంది. అంటే, ఇప్పుడు తొమ్మిదో తరగతి విద్యార్థులు ఇకపై కంటిన్యూగా త్రిభాషా విధానాన్ని అనుసరించాలి. ఇందుకోసం ఎన్‌సీఈఆర్‌టీ సిలబస్ సిద్ధంగా ఉంది. విద్యార్థులు మూడు భాషల్ని ఆర్1, ఆర్2, ఆర్3గా చదువుకోవాలి. రెండు భారతీయ భాషలు ఇందులో తప్పనిసరి. అవసరమైతే మూడో భారతీయ భాషను ఎంచుకోవచ్చు. లేదా ఏదైనా ఒక విదేశీ భాషను కూడా నేర్చుకోవచ్చు. అలాగే, నాలుగో భాషగా కూడా విదేశీ భాషను ఎంచుకోవచ్చు.మరోవైపు పదో తరగతి విద్యార్థులకు ఈ విషయంలో సీబీఎస్ఈ శుభవార్త చెప్పింది. పదో తరగతిలో మూడో భాషకు బోర్డు ఎగ్జామ్ ఉండదు. అయితే, మూడో భాషకు సంబంధించిన మార్కులు తుది మార్కుల జాబితాలో ఉంటాయి. ఎందుకంటే ఈ పరీక్షల్ని స్కూల్‌లోనే ఇంటర్నల్‌గా నిర్వహిస్తారు. ఏడాదంతా నిర్వహించిన పరీక్షల్లో మార్కుల ఆధారంగా, తుది జాబితాలో వీటిని ప్రచురిస్తారు. బోర్డ్ ఎగ్జామ్ మాత్రం ఉండదు. అలాగే, పదో తరగతిలో మూడో భాషతో సంబంధం లేకుండా విద్యార్థులు బోర్డ్ ఎగ్జామ్స్ రాయొచ్చు. మూడో భాష ఆధారంగా ఏ విద్యార్థినీ పరీక్షకు నిరాకరించకూడదు. పదో తరగతి విద్యార్థులపై ఒత్తిడి తగ్గించేందుకు సీబీఎస్ఈ ఈ నిర్ణయం తీసుకుంది. సీబీఎస్ఈకి సంబంధించి గత ఏప్రిల్‌లోనే 2026--27 విద్యా సంవత్సరం ప్రారంభమైంది. అయితే, వారిపై ఒత్తిడి పెంచడం ఇష్టం లేక, నెమ్మదిగా మూడో భాషను ప్రవేశపెట్టాలని బోర్డు భావించింది. అందుకే, వచ్చే జూలై నుంచి మాత్రమే మూడో భాష అమలు చేయాలని నిర్ణయించింది.

# పెట్రోల్, డీజిల్ ధరల పెంపును నిరసిస్తూ సిపిఐ ఆందోళన



**వాస్తవం : ధూల్మిట్ట**

పెట్రోల్, డీజిల్ ధరల పెంపు కేంద్రంలోని మోడీ ప్రభుత్వ అసమర్థ పాలనకు నిదర్శనమని సిపిఐ ధూల్మిట్ట మండల కార్యదర్శి వలబోజు నరసింహాచారి విమర్శించారు.శనివారం మండలంలోని జాలపల్లి గ్రామ చౌరస్తాలో ప్రధాన రహదారిపై ప్రజలతో కలిసి సిపిఐ నాయకులు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నరసింహాచారి మాట్లాడుతూ..ప్రధాని నరేంద్ర మోడీ బీజేపీ ప్రభుత్వం 13 ఏళ్ల పాలనలో పేద ప్రజలకు చేసింది ఏమీ లేదు.అనేకసార్లు నిత్యావసర సరుకుల ధరలతో పాటు పెట్రోల్,డీజిల్, వంటగ్యాస్ ధరలు విపరీతంగా పెంచి సామాన్య ప్రజల నడ్డి విరుస్తోంది అని మండిపడ్డారు.వెంటనే పెంచిన పెట్రోల్,డీజిల్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై దేశవ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు సిద్ది సత్తిరెడ్డి, అప్పయ్యగారి పద్మారెడ్డి, ఇస్తారి సాయిలు, గుండెల్లి సంపత్, బందారం సాయి, గొట్టిముక్కల పెంటాచారి, నాగులపల్లి కనకయ్య,యచరేణి బాలరాజు,తుపాకుల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మేంద్ర ప్రధాన్‌ను తొలగించండి

**న్యూఢిల్లీ:** సంచలనం సృష్టించిన 'నీట్' ప్రశ్నాపత్రం లీక్‌కు సంబంధించి కేంద్రంపై లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ శనివారం నాడు విమర్శలు కొనసాగించారు. తక్షణం కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్ట్ పెట్టారు. ప్రశ్నాపత్రాల లీకేజీతో 22 లక్షల మంది నీట్ విద్యార్థులు నష్టపోయారని, అయినప్పటికీ ప్రధాని దీనిపై పెదవి విప్పడం లేదని విమర్శించారు. ధర్మేంద్ర ప్రధాన్‌ను తక్షణం తొలగిస్తారా స్వయంగా ప్రధానమంత్రే ఇందుకు బాధ్యత వహిస్తారా? అని ప్రశ్నించారు. 'మోదీ జీ... ధర్మేంద్ర ప్రధాన్‌ను ఇప్పుడే తొలగించండి' అని ఆ ట్వీట్‌లో రాహుల్ పేర్కొన్నారు. వైద్యకశాలల్లో అడ్మిషన్ల కోసం మే 3న నిర్వహించిన నేషనల్ ఎలిజిబిలిటీ-కమ్-ఎంట్రన్స్ (అండర్‌గ్రాడ్యుయేట్) పరీక్షలో అవకతవకలు వెలుగుచూడటంతో దీనిని రద్దు చేశారు. దీంతో దేశంలోని నలుమూలల నుంచి విమర్శలు వెల్లువెత్తాయి. జూన్ 21 తిరిగి పరీక్షలు నిర్వహిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. దీనిపై రాహుల్ విమర్శలు గుప్పిస్తూ, నీట్ పరీక్షల కోసం రెండేళ్ల పాటు 22 లక్షల మంది విద్యార్థులు రేయింబవళ్లూ కష్టపడ్డారని, వారి కఠోర శ్రమ బూడిదలో పోసిన పన్నీరయిందని అన్నారు. పరీక్షలకు రెండ్రోజుల ముందే నీట్ పేపర్ వాట్సాప్‌లో డిస్ట్రిబ్యూట్ అయిన విషయం యావద్దేశానికి తెలుసునని చెప్పారు. దీనితో తనకే లాంటి సంబంధం లేదని ధర్మేంద్ర ప్రధాన్ చెబుతున్నారని అన్నారు. ఆర్ఎస్ఎస్, బీజేపీ, యూనివర్సిటీ అధికారుల కుమ్మక్కు కావడం వల్లే విద్యావ్యవస్థకు తీవ్రనష్టం జరిగిందని ఆరోపించారు. ప్రతిభ ఆధారంగా కాకుండా సైద్ధాంతిక అనుబంధాల ఆధారంగానే వైస్ ఛాన్సలర్ల నియామకాలు జరుగుతున్నాయని అన్నారు. వైస్ ఛాన్సలర్ కావడానికి ఎలాంటి సబ్జెక్ట్ నాలెడ్జ్ అవసరం లేదని, ఆర్ఎస్ఎస్‌కు చెందిన వారైతే చాలని, ఈ విషయం యావద్దేశానికి తెలుసునని అన్నారు. ఆర్ఎస్ఎస్ ఐడియాలజీ లేకుంటే ఎప్పటికీ వైస్ ఛాన్సలర్లు కాలేరని అన్నారు. దేశంలో 80 సార్లు పేపర్ లీక్‌లు జరిగాయని, రెండు కోట్ల మంది యువత భవిష్యత్తు నాశనమైందని లెక్కలు చెప్పారు. పేపర్ లీకేజీలకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ధర్మేంద్ర ప్రధాన్‌ను పదవి నుంచి తొలగించాలని మరోసారి డిమాండ్ చేశారు.

# కాటారం పీహెచ్‌సీలో డెంగ్యూ నివారణ అవగాహన ర్యాలీ

### దోమల నిర్మూలనతోనే డెంగ్యూకు అడ్డుకట్ట డాక్టర్ ఎం. మౌనిక

వాస్తవం : కాటారం



కాటారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం సందర్భంగా ప్రజలకు డెంగ్యూ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.డెంగ్యూ వ్యాధి ఏడిస్ ఈజిప్టై దోమ కుట్టడం వల్ల వస్తుందని,ఇది తీవ్రమైన జ్వరం,తలనొప్పి,కండరాలు, కీళ్ల నొప్పులు, దద్దుర్లు వంటి లక్షణాలతో బాధిస్తుందని వైద్య సిబ్బంది వివరించారు.డెంగ్యూ లక్షణాలు కనిపిస్తే వెంటనే ఆరోగ్య కేంద్రంలో రక్త పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, పాత టైర్లు, ప్లాస్టిక్ కప్పులు, కొబ్బరి చిప్పలు వంటి వాటిలో నీరు నిల్వ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డే పాటించాలని, దోమతెరలు ఉపయోగించాలని, కిటికీలకు జాలీలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రజలందరూ కలిసి దోమల నిర్మూలనలో భాగస్వాములు కావాలని స్థానిక వైద్యాధికారిణి డాక్టర్ ఎం. మౌనిక తెలిపారు. అనంతరం అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహిళా హెల్త్ సూపర్వైజర్ సరళ,హెల్త్ అసిస్టెంట్లు సరోజన,శ్యామల, ఫార్మసిస్టు రసియా,ఆశా కార్యకర్తలు,వైద్య సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# డీజీపీ సీవీ ఆనంద్‌తో చిర్రా రవీందర్ యాదవ్ భేటీ

### నూతన డీజీపీగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శుభాకాంక్షలు వెల్లడి



వాస్తవం : శేరిలింగంపల్లి

తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన సీవీ ఆనంద్ తో శేరిలింగంపల్లి ఉద్యమ నాయకులు,భారాస సీనియర్ నేత చిర్రా రవీందర్ యాదవ్ భేటీ అయ్యారు.ఈ సందర్భంగా సీవీ ఆనంద్‌కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. 1991 బ్యాచ్‌కు చెందిన ఈ సీనియర్ ఐపీఎస్ అధికారి, తన సుదీర్ఘ అనుభవంతో రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణను సమర్థవంతంగా కొనసాగించాలని, పోలీస్ వ్యవస్థను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని ఆకాంక్షిస్తూ.. ఆయన పదవీకాలం విజయవంతం కావాలని కోరుకుంటున్నామని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర పోలీస్ వ్యవస్థకు సీవీ ఆనంద్ అనుభవం, నాయకత్వం, సేవా భావం మరింత శక్తినివ్వాలని కోరుకున్నట్లుగా చిర్రా రవీందర్ యాదవ్ పేర్కొన్నారు. హైదరాబాద్ లోని శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఐటీ విస్తరించిందని, అత్యధిక జనాభా ఉన్నారని, ఆ ప్రాంతంపై నిఘాను పటిష్టం చేయాలని కోరినట్లుగా చిర్రా రవీందర్ యాదవ్ తెలిపారు. అలాగే జీరో క్రైమ్ రేట్ సాధించేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

# మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ జన్మదిన వేడుకలు

### ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ

వాస్తవం : రామగిరి : పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం లోని ముస్త్యాలలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ జన్మదిన వేడుకలు పుర స్కరించుకొని సుందిళ్ల రాజు ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పాకెట్స్ అందజేశారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ జన్మదిన సందర్భంగా రుద్రారంలో నిర్వహించిన మెగా రక్త దాన శిబిరంలో పాల్గొన్నారు.ఉప సర్పంచ్ బాసినేని వినోద- సత్యనారాయణ రావు,బొడ్డు పెల్లి రవి,గోశిక నరసయ్య,కాశిపేట ప్రశాంత్,మద్దెల కొమురయ్య,రౌతు రమేష్,సుందిళ్ల సతీష్. కొండ్ర అంజయ్య ఆవునూరి సాగర్,సాధుల సందీప్. బొడ్డు పెల్లి రాకేష్.సిద్ధ శేఖర్ సుధమల్ల రోహిత్,పులి అభిలాష్,కంది గురువయ్య రామగిరి కృష్ణ అవునూరి రాజేశం, ఎలుకటూరి అరవింద్,బొడ్డుపల్లిఎల్లయ్య పాల్గొన్నారు.



# రైతులకు అవస్థలు లేకుండా వరి ధాన్యం కొనుగోలు సజావుగా నిర్వహించాలి

### ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ వేగవంతం చేయాలి

### రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

### అధికారులతో టెలీ కాన్ఫరెన్స్

వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

రైతులకు ఎలాంటి అవస్థలు లేకుండా వరిధాన్యం సేకరణ ప్రక్రియలో నిమగ్నమైన అధికారులు అప్రమత్తంగా ఉండి క్షేత్ర స్థాయిలో కొనుగోళ్ళ ప్రక్రియ వేగవంతం అయ్యేలా పర్యవేక్షణ చేయాలని, ధాన్యం తరలింపు, ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీలో జాప్యం లేకుండా చూడాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.వరిధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతం,వాహనాల ద్వారా ధాన్యం తరలింపు, హమాలీల సంఖ్య పెంచి అన్ లోడింగ్ చేయడం, ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ, రైతులకు ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలు,తదితర అంశాలపై శనివారం జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి ఆర్ డి ఓ లు,పౌర సరఫరాలు, వ్యవసాయ,సహకార శాఖ,గ్రామీణాభివృద్ధి శాఖ, రవాణా,మెప్మా,మార్కెటింగ్,మార్క్ ఫెడ్,కార్మిక శాఖ అధికారులు, అన్ని మండలాల ప్రత్యేకాధికారులు, తహసీల్దార్లు, ఏపీఎం లు, ప్యాక్స్ సెక్రటరీలతో జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం తూకం వేయడం, తూకం వేసిన ధాన్యాన్ని మిల్లులకు, గోదాములకు తరలించడంపై అధికారులు దృష్టి సారించి, క్షేత్ర స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని, కొనుగోళ్ళ ప్రక్రియ సజావుగా పూర్తయ్యేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.కొనుగోలు కేంద్రాల నుండి తూకం వేసిన ధాన్యం బస్తాలను తరలించేందుకు సరిపడా వాహనాలు అందుబాటులో ఉండేలా చూడాలని, వాహనాలు సమకూర్చకపోతే సంబంధిత కాంట్రాక్టర్ల పై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో డిమాండ్ కు అనుగుణంగా వాహనాలు సమకూర్చాలని ఆదేశించారు.కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం లోడింగ్ కోసం, మిల్లులు, అపరల్ పార్క్ లో ధాన్యం అన్ లోడింగ్ చేయడం కోసం హమాలీల కొరత లేకుండా చూడాలని,హమాలీల సంఖ్యను డిమాండ్‌కు అనుగుణంగా పెంచి,ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్' స్పష్టం చేశారు. హమాలీలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ముఖ్యంగా రైతులకు ఇబ్బందులు కలగకుండా రైతుల నుండి సేకరించిన ధాన్యానికి సంబంధించిన ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ జాప్యం చేయవద్దని ఆదేశించారు. ఏపీఎం లు ప్రత్యేకంగా దీనిపై దృష్టి సారించి తమ పరిధిలోని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ వేగవంతం చేసేలా పర్యవేక్షణ చేయాలన్నారు.కొనుగోలు కేంద్రాలు,మిల్లుల వద్ద ఉన్న పరిస్థితులను పర్యవేక్షణ చేయడానికి కేటాయించిన రెవెన్యూ, ఇతర శాఖల సిబ్బంది సమన్వయం చేసుకుని విధులు నిర్వర్తించాలని, క్షేత్ర స్థాయిలో ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే జిల్లా



యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఇబ్బందులు లేకుండా,సజావుగా పూర్తి చేసేందుకు అధికారులు బాధ్యతాయుతంగా పని చేయాలని, సెలవు రోజుల్లో సైతం అధికారులు క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉండాలని ఆదేశించారు.అధికారుల క్షేత్ర స్థాయి పర్యటనలతో సమస్యలు పరిష్కరించేందుకు ఆస్కారం ఉంటుందని, తమ పరిధిలో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను సంబంధిత శాఖల అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు తప్పనిసరిగా తనిఖీలు చేస్తూ సూచనలు చేయాలని సూచించారు.

# ధాన్యం దిగుమతిలో జాప్యం తగదు

**నిర్దేశించిన లక్ష్యం ప్రకారం సజావుగా కొనసాగాలి**

**సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె.హైమావతి**

వాస్తవం : హుస్నాబాద్

ధాన్యం దిగుమతిలో జాప్యం తగదని,మిల్లుల్లో నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా ధాన్యాన్ని తప్పనిసరిగా మిల్లర్ యజమానులు దిగుమతి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆదేశించారు. శనివారం హుస్నాబాద్ మండలంలోని పందిళ్ళ గ్రామంలో గల షణ్ముఖ ఇండస్ట్రీస్,గౌరీ శంకర్ ఆగ్రో ఇండస్ట్రీస్,పవనసుత ఇండస్ట్రీలలో ధాన్యం దిగుమతి ప్రక్రియను శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా కొనసాగుతుందని, దిగుమతి చేసే ప్రతి మిల్లుకు నిర్దేశించిన లక్ష్యం ప్రకారం ధాన్యం దిగుమతి జరగాలని తెలిపారు.అకాల వర్షాలు పడితే ధాన్యం తడిసిపోతుందనే కారణం చేత ధాన్యాన్ని స్థానికంగా అందుబాటులో ఉన్న ట్రాక్టర్ మరియు ఇతర వాహనాలలో పంపించడం జరుగుతుందని మిల్లర్ యజమానులు ఇందుకు సహకరించాలని చెప్పారు. దిగుమతిలో జాప్యం జరగకుండా ఉండాలంటే ఎక్కువ మంది హమాలీలను అందుబాటులో ఉంచి షిఫ్ట్ ల వారీగా పని చేయించాలని ఆదేశించారు. గ్రామాల్లో స్థానికంగా పనిచేసే హమాలీలను సమకూర్చుకుని,ఎక్కడ కొనుగోలు కేంద్రాల్లో అక్కడ హమాలీలు పనిచేస్తే మిల్లులో దిగుమతికి ఆలస్యం కాదని ఈ బాధ్యతను స్థానిక తహసిల్దార్ చూసుకోవాలని అన్నారు. ధాన్యం దిగుమతి కాగానే మిల్లర్ అక్నాలెడ్జ్మెంట్, ట్రక్ షీట్ జనరేట్, ఓ పి ఎం ఎస్ అప్ లోడ్ పెండింగ్ ఉంచకుండా వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. దిగుమతిలో జాప్యం కాకుండా రెవెన్యూ అధికారులను నియమించినట్లు చెప్పారు. ఈ క్షేత్రస్థాయి పర్యవేక్షణలో కలెక్టర్ వెంట ఆర్డిఓ రామ్మూర్తి, ఏసీపీ సదానందం, తహసిల్దార్ లక్ష్మారెడ్డి, ఎస్సై లక్ష్మారెడ్డి, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.ఖరీఫ్ సీజన్‌లో సన్న వరి ధాన్యం పండించాల్ని వచ్చే ఖరీఫ్ సీజన్‌లో సన్న వరి ధాన్యం పండించేందుకు ప్రతి రైతు ముందుకు రావాలని కలెక్టర్ కె.హైమావతి పిలుపునిచ్చారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాంలో వరి ధాన్యం దిగుమతి ప్రక్రియను తనిఖీ చేశారు. హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ లో 5000 మెట్రిక్ టన్నుల 2 గోదాంలలో హుస్నాబాద్, అక్కన్నపేట మండలాలకు సంబంధించిన వరి ధాన్యాన్ని దిగుమతి చేస్తున్నామని తెలిపారు. అకాల వర్షాల వలన రైతులు నష్టపోకుండా గోదాముల్లో ధాన్యం దిగుమతి చేస్తున్నామని, హమాలీలు ఇందులో మాత్రమే పనిచేయాలని బయటకు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వచ్చే ఖరీఫ్ లో సన్న వడ్లను పండించాలని, సన్న వడ్లకు బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు. రేషన్ షాపుల్లో సన్న బియ్యం సరిపోక ఇతర జిల్లాల నుండి దిగుమతి చేసుకున్నట్లు అందుకే రైతులు సన్న వరి పండించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.లి నాలుగు వరుసల రోడ్డు పరిశీలించిన కలెక్టర్న్ హుస్నాబాద్ నుండి కొత్తపల్లి వరకు రూ. 77.20 కోట్లతో నాలుగు వరుసల రోడ్డు నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. రోడ్డు వెంబడి చెట్లు, పొదల తొలగింపు ప్రక్రియ దాదాపు పూర్తయిందని,ఎలక్ట్రిక్ స్తంభాల షిఫ్టింగ్ పనులు వేగంగా కొనసాగుతున్నట్లు తెలిపారు. మున్సిపల్ కమిషనర్, కాంట్రాక్టర్ జాయింట్ పర్యవేక్షణ చేసి మున్సిపల్ ప్రాంతాల్లో పెండింగులో ఉన్న చెట్లు కటింగ్, మార్కింగ్ చేసిన వరకూ నివాసాలను తొలగించే ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్ణీత కాల వ్యవధిలోపు నిర్మాణం పూర్తి చేయాలన్నారు. కలెక్టర్ వెంట విద్యుత్ శాఖ డీఈ, ఇతర అధికారులు ఉన్నారు.






### కాంగ్రెస్ పాలనలో రైతుల బతుకులు ఆగమాగం .. వరి ధాన్యాన్ని

# వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేయాలి

**రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

వాస్తవం : రామగుండం రూరల్

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మండల కేంద్రంలోని వడ్ల కొనుగోలు కేంద్రాలను మాజీ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పార్టీ రాష్ట్ర నాయకులు కోరుకంటి చందర్ సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ పదేళ్ల కేసీఆర్ పాలన యావత్ తెలంగాణ రైతాంగం రాజులుగా దర్జాగా బతికారని,రెండున్నర సంవత్సరాల కాంగ్రెస్ పరిపాలనలో రైతుల జీవితాలను అగమాగం అయ్యాయని రైతుల కంట కన్నీరు పెట్టిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. టీటీఎస్ అంతర్గాం,పెద్దంపేట గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించారు. అలాగే కాంగ్రెస్ పాలనలో దోచుకో,దాచుకో అనే నినాదం తప్ప,రైతులను ఆదు కునే ధ్యాసలేదని విమర్శించారు. కొనగొలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వ యంత్రాంగం చేసిన జాప్యం ఇప్పుడు, రైతుల పాలిటశాపంగా మారిందని మండి పడ్డారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో రైతుల అంత సంతోషంగా ఉన్నారని కాంగ్రెస్ పాలనలో రైతుల కళ్ళల్లో కన్నీళ్లు వస్తున్నాయని అన్నారు.బీ ఆర్ఎస్ హయాంలో రైతు సంక్షేమానికి పెద్దపీట వేశారని సకాలంలో ఎరువులు పంపిణీ రైతుబంధు ధాన్యం కొనుగోలు చేసి నేరుగా రైతుల ఖాతాలో డబ్బులు జమా చేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు.20 రోజులుగా ధాన్యం కొనుగోలు కేంద్రంలో నిల్వ ఉండటంతో ఇటీవల అకాల వర్షాలు కురిసి ధాన్యం తడిసి రైతులకు ఇబ్బంది కలుగుతుందని అన్నారు.దాన్యం బస్తాల్లో కీలోల్లో కోతలు విధించడంతో రైతుకు అర్దికంగా నష్టం జరుగుతుందన్నారు. రాష్ట్రం ప్రభుత్వం వెంటనే వరి దాన్యం కోనుగోలు చేసి రైతుల ఖాతాలో డబ్బులు జామా చేయాలని డి మాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో బీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గోపు అయిలయ్య యాదవ్, పెద్దపేట మాజీ సర్పంచ్ ఆముల శ్రీనివాస్, ఉప సర్పంచ్ కరివేద స్రవంతి- శ్రీనివాస్ రెడ్డి, రమణారెడ్డి మండల ఇంచార్జ్ కోలా సంతోష్,మాజీ ప్రజా ప్రతినిధులు,మాజీ సర్పంచ్ లు బండారి ప్రవీణ్ కుమార్,ధరణి రాజేష్, తుంగపిండి సతీష్,బండి మహేష్ గౌడ్,రామగుండం పట్టణ ఇన్చార్జి బోడ్డుపల్లి శ్రీనివాస్ నాయకులు కొలిపాక మధుకర్ రెడ్డి, ఎలుక కొమురయ్య,కాంపల్లి సంతోష్, విష్ణు, సుబ్రహ్మణ్యం, కాంపల్లి రాజేష్ అవునూరి ప్రశాంత్,గోర్క సంతోష్, సీనియర్ నాయకులు దొమ్మేటి వాసు, ఈదునూరి శ్రీకాంత్ పాటు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



**బదిలీపై వెళ్తున్న ఎస్‌బిఐ ఉద్యోగి**

## మారేపల్లి ప్రశాంత్‌కు ఘన సన్మానం



వాస్తవం : రామగిరి

రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో పని చేస్తున్న అసిస్టెంట్ మేనేజర్ మారేపల్లి ప్రశాంత్ బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఘనంగా సన్మానించడం జరిగింది.బ్యాంకులో ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ, ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించిన ప్రశాంత్ ను ఖాతాదారులు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్,మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి,సత్యనారాయణ గౌడ్,గుండం రవి,తీగల శ్రీధర్,బ్యాంక్ సిబ్బంది అసిస్టెంట్ మేనేజర్ శ్రీకాంత్,రాజు,కే.రాజారామ్,శ్రీహరి,ఎం.ప్రత్యూష (క్యాషియర్),కార్తీక్ పాల్గొన్నారు.మారేపల్లి ప్రశాంత్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటున్నామని తెలిపారు.

జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం
Red 914/2015
జర్నలిస్టు సంక్షేమమే పరమావధిగా
జర్నలిస్టు హక్కుల కోసం....
వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...
సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110

# ఇంటర్ స్పాట్ రెమ్యునరేషన్ చెల్లించాలి

**టీపీటీఎల్ఎఫ్ జిల్లా నాయకులు శేఖర్**

**నెలలు గడుస్తున్నా అందని పారితోషికం**

**సప్లిమెంటరీ స్పాట్ ను బహిష్కరిస్తాం**



వాస్తవం : తిరుమలగిరి

ఇంటర్మీడియట్ స్పాట్ రెమ్యునరేషన్ బకాయిలు వెంటనే చెల్లించాలని టీపీటీఎల్ఎఫ్ సూర్యాపేట జిల్లా నాయకులు పాలబిందెల శేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్‌చేసారు. శనివారం పట్టణ కేంద్రంలోని ఓ ప్రైవేట్ జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇంటర్ మూల్యాంకనం పూర్తై రెండు నెలలు కావొస్తున్నా, నేటికీ రెమ్యునరేషన్ బకాయిలు చెల్లించకుండా అధికారులు కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. గతంలో నెల రోజుల్లోగా విడుదలయ్యే పారితోషికాలు ఈసారి మాత్రం నెలలు గడిచినా అందకపోవడం పట్ల అధ్యాపకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నల్లగొండ స్పాట్ క్యాంప్‌లో మార్చి నెలాఖరులో ఇంటర్ మూల్యాంకనం పూర్తైందని,ఏప్రిల్ 12 న ఇంటర్ ఫలితాలు విడుదల చేశారని పేర్కొన్నారు. మే 13 నుండి ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభమైనా కూడా,నేటికీ రెమ్యునరేషన్ అందక ప్రైవేటు అధ్యాపకులు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వేరే జిల్లాలలో సబ్జెక్టుల వారీగా రెమ్యునరేషన్ పడుతున్నాయని,కానీ నల్లగొండ క్యాంప్‌లో అధ్యాపకులకు రెమ్యునరేషన్ చెల్లింపు విషయంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా ఇంటర్ బోర్డు అధికారులు వెంటనే స్పందించి ఇంటర్ స్పాట్ రెమ్యునరేషన్ చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సప్లిమెంటరీ స్పాట్ ను బహిష్కరిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎల్ఎఫ్ మండల నాయకులు బండారి కిరణ్, సుంకరి ఓంకార్, ధరావత్ బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# జనజీవన స్రవంతిలో కలిసిన మావోలకు రివార్డులు

**ఎస్పీ రోహిత్ రాజు**

**ఆపరేషన్ చేయూత కార్యక్రమానికి ఆకర్షితులైన మావోయిస్టులు**




కొత్తగూడెం : వాస్తవం

ఇటీవల పోలీసులు ఎదుట లొంగిపోయిన మావోయిస్టు పార్టీకి చెందిన వివిధ క్యాడర్లకు చెందిన 10 మంది సభ్యులకు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున మంజూరైన రివార్డులను శనివారం,జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తన చేతుల మీదుగా అందజేశారు. మావోయిస్టు పార్టీలో పనిచేస్తున్న సమయంలో వారి క్యాడర్ ను బట్టి తెలంగాణ ప్రభుత్వం రివార్డులను ప్రకటించింది. 10 మంది సభ్యులకు గాను 55,60,000/-(యాభై ఐదు లక్షలు) రూపాయలను ఎస్పీ చెక్కుల రూపంలో అందజేశారు. ప్రత్యేక చొరవ తీసుకొని లొంగిపోయిన వారందరికి ప్రభుత్వం తరపున రావాల్సిన రివార్డు నగదును ఎస్పీ అందజేశారు. రివార్డులను అందుకున్న వారిలో స్టేట్ కమిటీ మెంబెర్ – 01,డివిజనల్ కమిటీ మెంబర్స్– 01, ఏరియా కమిటీ మెంబెర్స్ – 06, దళ సభ్యులు – 02 లు ఉన్నారు. ప్రస్తుతం వారి స్థితిగతుల గురించి ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. రివార్డులను అందుకున్న సభ్యులకు ఎస్పీ కొన్ని సూచనలను చేశారు. రివార్డుల ద్వారా అందుకున్న నగదును విలాసాలకు ఉపయోగించకుండా, సక్రమ పద్ధతిలో జీవనోపాదికి ఉపయోగపడేలా వాటిని ఖర్చు చేసుకోవాలని సూచించారు. జిల్లా పోలీసులు చేపట్టిన “ఆపరేషన్ చేయూత” కార్యక్రమానికి ఆకర్షితులై లొంగిపోయిన మావోయిస్టులకు జిల్లా పోలీస్ శాఖ అండగా ఉంటుందని ఈ సందర్భంగా ఎస్పీ తెలియజేసారు. లొంగిపోయిన మావోయిస్టులకు పునరావాసంతో పాటు ప్రభుత్వం తరపున అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను అందిస్తున్నామని తెలియజేశారు.

# ఈ ఫార్మసీ విధానాన్ని రద్దు చేయాలి



**కెమిస్ట్ డ్రగ్గిస్ట్ భద్రాచలం**

**భద్రాచలం లో బంద్ కరపత్రాల ఆవిష్కరణ**

భద్రాచలం : వాస్తవం

రోగులకు అవసరమైన ఔషధాలను విక్రయించే విధానంలో ఈ ఫార్మసీ విధానాన్ని రద్దు చేయాలని భద్రాచలం కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు పరిమి సోమశేఖర్ డిమాండ్ చేశారు శనివారం స్థానిక జీయర్ మఠంలో దేశవ్యాప్త బంద్ కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఫార్మా రంగాన్ని ప్రభావితం చేస్తున్న పలు సమస్యలపై ఇప్పటికే విజ్ఞప్తులు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఈ ఫార్మసీ విక్రయాల ద్వారా ప్రజా ఆరోగ్యానికి ముప్పు ఉందన్నారు. ఆధునిక సాంకేతికతను అడ్డుపెట్టుకొని నకిలీ ప్రిస్క్రిప్షన్ ద్వారా ప్రజల ఆరోగ్యానికి తీవ్ర ముప్పు ఉందని హెచ్చరించారు. వాటిపై చర్యలు తీసుకోవాలని కోరినా స్పందించడం లేదని ఆరోపించారు. కోవిడ్ కాలంలో జారీ చేసిన తాత్కాలిక నోటిఫికేషన్‌ను ఉపసంహరించుకోవడమే కాకుండా, దేశంలో ఈ ఫార్మసీ విధానాన్ని పూర్తి గా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ల అనైతిక డిస్కౌంట్లను అరికట్టేందుకు నూతన విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యదర్శి నాగేశ్వరావు మాట్లాడుతూ మందుల దుకాణాల యజమానుల సమస్యలపై ఈ నెల 20వ తేదీన దేశవ్యాప్తంగా బంద్‌లో భాగంగా భద్రాచలంలో కూడాదుకాణాలను బంద్ చేసి,విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మెడికల్ షాపుల యజమానులు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

**బడిబాట కార్యక్రమంలో**

# సర్పంచ్ ప్రేమ్ ప్రసాద్



వాస్తవం : తిరుమలగిరి

తిరుమలగిరి మండలం కోక్యానాయక్ తండా ప్రాథమిక పాఠశాలలో బడిబాట ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై యాదగిరి అధ్యక్షతన పేరెంట్స్ టీచర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ ప్రేమ్ ప్రసాద్ ముఖ్య అతిధిగా పాల్గొని పాఠశాలలో విద్యార్థుల నమోదు పెంచడానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. స్థానిక పాఠశాలలోని విద్యార్థులు చదువులో రాణిస్తున్నారని,తల్లితండ్రులు తమ పిల్లలని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి వారి ఉజ్వల భవిష్యత్ కు మరియు గ్రామాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ప్రధానోపాధ్యాయులు యాదగిరి మాట్లాడుతూ ప్రభుత్వ బడిలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. విద్యార్థుల ప్రగతి మెరుగుదలకు మరియు గుణాత్మక విద్యను అందిందానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రతి తల్లిదండ్రులు పేరెంట్స్ టీచర్ మీటింగ్ కు హాజరై విద్యార్థుల ప్రగతి విశేషాలు విశ్లేషించుకొని,పాఠశాల అభివృద్ధికి తగు సూచనలు, సలహాలు ఇవ్వాలని కోరారు.

**శని భగవాన్ జయంతి వేడుకలు**

## ఘనంగా జరిపిన ఆలయ కమిటీ సభ్యులు



వాస్తవం : జూబ్లీహిల్స్

శని భగవాన్ జయంతి) శని అమావాస్య) అనేది హిందూ జ్యోతిష్యం, పురాణాల ప్రకారం శనీశ్వరుని జన్మ దినాన్ని జరుపుకునే అత్యంత పవిత్రమైన రోజుఅటువంటి శని భగవాన్ జయంతి వేడుకలను వెంకటగిరి(జూబ్లీహిల్స్ నియోజకవర్గం శ్రీకృష్ణ నగర్ డివిజన్ పరిధిలోని) శ్రీ శ్రీ శ్రీ. వీరాంజనేయ స్వామి దేవాలయంలో (శని భగవాన్ జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని) గణపతి హోమం,శనికి తైలాభిషేకం, శని హోమం ఘనంగా నిర్వహించారు దేవాలయ కమిటీ సభ్యులు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని శనిదేవుని ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా జరిపిన దేవాలయ కమిటీ సభ్యుల లో ఎ .శ్రీశైలం యాదవ్, బరిగేల జ్ఞానేశ్వర్, పులి రామ్మోహన్, బదుగు సతీష్, పాల్గొన్నారు. ఆలయ ప్రధాన పూజారులు ఈ.సంతోష్ శర్మ, సందీప్ శర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు శనిదేవుని మహిమల గురించి వివరించారు . తెల్లవారు జాము నుంచే భక్తులు అధిక సంఖ్యలో శని దేవుని స్వామివారి సేవలో పాల్గొన్నారు.




# చెరువు శిఖంలో అక్రమ కట్టడాలు

### నోటీసులుతో సరిపెడుతున్న అధికారులు

వాస్తవం : తిరుమలగిరి

తిరుమలగిరి మండలం కొక్యానాయక్ తండా గ్రామపంచాయతీ రెవిన్యూ శివారు చెరువు శిఖం భూమి అక్రమ కట్టడలకు అడ్డాగా మారింది. నువ్వు ఇల్లు కడితే నేను కట్టనా అంటూ పోటీపడుతున్న స్థానికులు. వివరాల్లోకి వెళితే తిరుమలగిరి మండలం లోని కొక్యానాయక్ తండా వలిగొండ తొర్రూర్ రహదారి పై ఉంటుంది. సర్వే నెంబర్ 167 లో చెరువు శిఖం భూమిలో స్థానికులు అనుమతులు లేకుండా ఇండ్ల నిర్మాణాలు చేపడుతున్నారు. ఇదేంటని అధికారులు ప్రశ్నిస్తే మేము గతంలోనే నిర్మించుకున్నాం మీరు ఇప్పుడు వచ్చి మమ్మల్ని ప్రశ్నిస్తే ఎలా అంటూ బెదిరిస్తున్న పరిస్థితి. ఇట్టి అక్రమ నిర్మాణాల వల్ల వర్షపు నీరు చెరువులోనికి రావడం లేదని రైతులు చెబుతున్నారు. వాస్తవంగా చెరువులో నీళ్లు నిండుగా ఉంటే భూగర్భ జలాలు పుష్కలంగా పెరుగుతాయి. తద్వారా పంటలకు సరిపడు సాగునీరు లభి



స్తుంది. అధికారులు ఇట్టి అక్రమ ఇండ్ల నిర్మాణ యజమానులకు సుమారు 24 మందికి నోటీసులు ఇచ్చినట్లు సమాచారం. అధికారుల నోటీసులు ఖచ్చితమైనవా..? నామమాత్రమేనా..? వేచి చూడాలి మరి. ఇదిలా ఉండగా.! ఇలాంటి నోటీసులకు బయపడేదిలేదు మా ఇండ్లకు డోఖా లేదంటూ బహిరంగ సవాళ్లు వినిపిస్తున్నాయి.

# డెంగ్యూ వ్యాధి గురించి అవగాహన కార్యక్రమం

వాస్తవం : తంగళ్ళపల్లి

జాతీయ డెంగ్యూ దినోత్సవం అవగాహన కార్యక్రమం, ర్యాలీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ రజిత అధ్యక్షతన తంగళ్ళపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించబడినది. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి నివారణలో భాగంగా తంగళ్ళపల్లి మండల ప్రజలందరూ "ఐక్యమవ్వండి, చర్యలు తీసుకోండి, డెంగ్యూ వ్యాధిని నివారించండి" అనే నినాదంతో ఈ సంవత్సరం ప్రజలందరినీ చైతన్యపరిచి, డెంగ్యూ జ్వరాన్ని రాకుండా చెయ్యాలని తెలియజేస్తూ, ముందు జాగ్రత్త లో భాగంగా గ్రామాలలో ప్రజలు ప్రతి ఒక్కరు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ, లార్వాలను నిల్వ లేకుండా నీటి తొట్టిలను,కుండలను,కొబ్బరి చిప్పలు, టైర్లలో, కూలర్ల, నీరు నిల్వ లేకుండా చేయడంతో పాటు, ఇంటి డోర్లకు, కిటికీలకుజాలీలు అమరచాలని, డెంగ్యూ దోమలు సహజంగా మధ్యాహ్నం సమయంలో చీకటి ప్రదేశంలో, మంచినీటిలో ఆవాసం ఏర్పరచుకొని లార్వాలు ఎక్కువగా వృద్ధి చెందుతాయని, ఈ సమయంలో దోమలు కుట్టకుండా జాగ్రత్తలు పాటించాలని, దోమలు కుట్టకుండా సాయంత్రం 6 గంటల నుండి 7 గంటల సమయంలో ఇంటి తలుపులు మూసిన ఎడల దోమలు ఇంట్లోకి రావు అని, ఇంటిలో మస్కిటో తేరా వాడాలని, మస్కిటో ఆయిల్(అల్ అవుట్, గుడ్ నైట్) పాదాలు, చేతులు కవర్ అయ్యేటట్టు దోమలు కుట్టకుండా దుస్తులు



ధరించాలని, డెంగ్యూ జ్వరం104 డిగ్రీల ఉంటుందని, తల నొప్పి, కంటి రెప్పల వెనుక భాగం నొప్పి, చర్మంపై ఎర్రటి దద్దుర్లు, కండరాల నొప్పి, వికారము వాంతులు ఉంటాయని, తీవ్రమైన డెంగ్యూ జ్వరము ముక్కు, పంటి దౌడల నుంచి రక్తస్రావం, మల్లం లో, వాంతులు రక్తస్రావము, తీవ్రమైన కడుపునొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది,మత్తుగా,అలసటగా ఉంటారని ముందు జాగ్రత్త లో డెంగ్యూ జ్వరమును తొందరగా గుర్తించడం, ఎక్కువగా ద్రవాలు ఓ ఆర్ ఎస్,పండ్ల రసాలు తాగడం, తేలికపాటి ఆహారం తీసుకుంటూ విశ్రాంతిగా ఉండాలని, చికిత్స పారాసెటమాల్ మాత్రలు మాత్రమే వాడాలని ఈ సందర్భంగా తెలియజేసినారు. తదనంతరం అవగాహన ర్యాలీ ప్రారంభించినారు. తంగళ్ళపల్లి సర్పంచ్ లక్ష్మీ రాజం, మండల పరిషత్ అధికారి రమేష్, ఎంపీ ఓ మీర్జా,పోగ్రామ్ అధికారి డాక్టర్ అనిత,డాక్టర్ సంపత్,వైద్యాధికారి డాక్టర్ స్నేహ,డిప్యూటీ డెమో రాజ్ కుమార్,మోహన్,రాజు,కృష్ణమూర్తి,సూపర్వైజర్లు, ఏఎన్ఎం లు ఆశాలు వార్డు సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీ శనీశ్వర భగవాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు

వాస్తవం : రాజేంద్రనగర్

శని అమావాస్య పురస్కరించుకొని రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని పలు శనీశ్వర ఆలయాలు ప్రత్యేక పూజా కార్యక్రమాలతో భక్తులతో కిటకిటలాడాయి. శనివారం గన్నిమియాగుడాలోని శ్రీ శనీశ్వర భగవాన్ దేవాలయంలో జరిగిన తైలాభిషేక పూజ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. శనీశ్వరుని అనుగ్రహంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేసిన దేవాలయ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. సాధారణంగా ఏడాదికి ఒకటి లేదా రెండుసార్లు శనివారం రోజున వచ్చే



అమావాస్య తిథిని భక్తులు ఎంతో ప్రత్యేకంగా భావిస్తారు. ఈరోజు శనీశ్వరుడిని పూజించి తైలాభిషేకం చేయడం వల్ల శని దోషాలు పోతాయని భక్తుల నమ్మకం.

## మహిళల,చిన్నారుల భద్రతపై అవగాహన



వాస్తవం : చందుర్తి

మహిళల,బాలికల, చిన్నారుల భద్రతపై చందుర్తి ఎస్ఐ జిల్లెల్ల రమేష్ ప్రజలకు అవగాహన కల్పించారు. మండలంలోని మరిగడ్డ గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేసే ప్రాంతానికి శనివారం వెళ్లి మహిళల పట్ల జరుగుతున్న అన్యాయాలు,నేరాలు,తదితర వాటిపై అవగాహన కల్పించారు. పని ప్రాంతంలో లేదా ఏ ఇతర ప్రాంతంలోనైనా మహిళలను వేధించినట్లయితే 112 నంభర్‌కు కాల్ చేయాలని కోరారు. ఇంకా ఏమైనా అత్యవసర సమస్య ఉంటే చందుర్తి పోలీస్ స్టేషన్ కు వచ్చి మహిళా పోలీస్ సిబ్బందికి తమ బాధను తెలుపవచ్చని అన్నారు. మహిళల భద్రత పోలీసుల ప్రథమ ప్రాధాన్యమని, శాంతి భద్రతల పరిరక్షణ కోసం ఎల్లప్పుడు పోలీసులు అందుబాటులో ఉంటారని ఎస్ ఐ జిల్లెల్ల రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపీవో రాజయ్య,సిబ్బంది,పోలీస్ సిబ్బంది రవి, సిరివెన్నెల,తదితరులు,ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## పోలీసుల సూచనలు పెడచెవిన పెట్టొద్దు

### అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తే సమాచారం ఇవ్వండి

### సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శాతరాజు ప్రశాంత్




వాస్తవం : హుస్నాబాద్

దొంగతనాలు, చైన్ స్నాచింగ్ సంఘటనలు జరుగుతున్న నేపథ్యంలో అక్కన్నపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరుతూ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శాతరాజు ప్రశాంత్ ప్రకటన విడుదల చేశారు. ఎండాకాలంలో రాత్రివేళ చల్లగాలి కోసం ఆరుబయట లేదా డాబాల మీద పడుకునే ప్రజలు భద్రతా కారణాల దృశ్య తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆరు బయట గాని డాబాల మీద గాని పడుకునే ముందు ఇంటి తలుపులు, కిటికీలు సరిగ్గా వేసారో లేదో చూసుకోవాలన్నారు. విలువైన వస్తువులు ధరించి పడుకోకూడదని,అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు గాని,ఎమర్జెన్సీ నెం. 100 కు గాని సమాచారం అందించాలన్నారు. భద్రత మరియు ఆరోగ్య విషయంలో ఏమాత్రం అజాగ్రత్త వహించినా ప్రమాదంలో పడే అవకాశం ఉందని, గుర్తు తెలియని దొంగలు వచ్చి బంగారు ఆభరణములు వస్తువులు దొంగతనం చేసే అవకాశం ఉంది కాబట్టి ఆరుబయట పడుకునేవారు చాలా జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు. పోలీసుల సూచనలు పెడచెవిన పెటకుండా తగు జాగ్రత్తలు పాటించి పోలీసులకు సహకరించాలని కోరారు.

# నిబంధనలు పాటించకుండా సీసీ రోడ్ల నిర్మాణం

**వరదొస్తే షాపుల్లో నీరు చేరి ఆర్థికంగా నష్టపోయే అవకాశం**
**ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారని బి ఎస్పి ఆరోపణ**

**వాస్తవం : హుస్నాబాద్**





హుస్నాబాద్ మున్సిపాలిటీలోని 14వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణం విషయంలో సదర్ కాంట్రాక్టర్, మున్సిపాల్ ఏఈ అవగాహన లేకుండా చేస్తున్న తప్పుల వల్ల గత వర్షాకాలంలోనే వరద ప్రభావంతో ఇబ్బందులు పడ్డారని బిఎస్పి నియోజకవర్గ ప్రతినిధి పశ్చిమ రవీందర్ గౌడ్ ఆరోపించారు. నిబంధనలు పాటించకుండా మళ్లీ సీసీ రోడ్లమీద రోడ్లు ఎత్తు పోయడం వల్ల మళ్లీ వర్షాకాలంలో వరదలు వస్తే గతంలో వలె ఆర్థికంగా నష్టపోయే అవకాశాలు ఉన్నాయని ఇబ్బందులు పడతామని సదరు 14వ వార్డు ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారని అన్నారు. పాత సీసీ రోడ్డు తొలగించి మళ్లీ కొత్త సీసీ రోడ్డు పోయవలసిన కాంట్రాక్టర్ అధికారుల అధిక లాభం కొరకు ప్రజలు ఎంత ఇబ్బందులు పడ్డా మాకు అవసరం లేదని రాత్రికి రాత్రి నాణ్యత రహితంగా రోడ్లు పోస్తూ ప్రజలను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్న పరిస్థితులు కనబడుతున్నాయని చెప్పారు. మొన్నటికి మొన్న సంధి రెడ్డి ఇంటి వద్ద నుండి గాంధీ వరకు పోసిన సీసీ రోడ్డు విషయంలో కూడా నిబంధనలు పాటించకుండా రోడ్డుమీద రోడ్డు వేసి ప్రజలను ఇబ్బందులు పెట్టే విధంగా నిర్మించడం జరిగిందని హుస్నాబాద్ మున్సిపాలిటీకి మంజూరైన రూ.10 కోట్ల అభివృద్ధి నిధులు ఎక్కువగా వెనుకబడి ఉన్న ప్రాంతాలలో డ్రైనేజీ కావచ్చు సిసి రోడ్లు కావచ్చు నిర్వహించవలసిన అవసరం ఉన్న కూడా 100 శాతం అభివృద్ధి అయిన వార్డులలో మళ్లీ ఏ రకంగా పెడుతున్నారని మున్సిపల్ కమిషనర్ ను ప్రశ్నించారు. రూ.10 కోట్ల అభివృద్ధి నిధులకు సంబంధించి జరిగిన పనుల మీద ఇప్పటికీ కూడ క్వాలిటీ కంట్రోల్ అధికారులు కన్నెత్తి చూసిన పరిస్థితులు లేవు. క్వాలిటీ కంట్రోల్ అధికారులు మొత్తం డబ్బు మత్తులో మునిగిపోయి సీసీ రోడ్లు గత నాలుగేళ్ల కింద మూడేళ్ల కింద పోసిన డ్రైనేజీలు కొట్టుకుపోయిన పరిస్థితి ఉన్నదని, పెద్ద పెద్ద గుంతలు ఏర్పడటం తో ఏ రకమైన నాణ్యత పరీక్షలు చేస్తున్నారో మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రజలు గాని అర్థం చేసుకోవాలని ప్రజాధనం దుర్వినియోగం విషయంలో మంత్రి విచారణ జరపాలని ఈ సందర్భంగా కోరారు. గత వర్షాకాలంలో మూడో వార్డులో వినాయక నగర్ వీధిలో మెంత తుఫాను వచ్చినప్పుడు ఆ వీధి కాలనీ మొత్తం మంత్రి పొన్నం ప్రభాకర్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పర్యవేక్షణ చేసి వచ్చే వర్షాకాలం నాటికి వరద ముప్పు లేకుండా చేస్తామని హామీ ఇచ్చి ఎటువంటి వరద నీటి నిరోధక చర్యలు తీసుకోకుండా ఇచ్చిన హామీని పట్టించుకోని పరిస్థితి కనబడుతుంది. అదేవిధంగా మున్సిపల్ కమిషనర్ 100 శాతం అభివృద్ధి అయిన వార్డులను వాటి వివరాలు ప్రకటించాలని అట్టి వార్డులకు నిధులు ఇవ్వద్దని, అభివృద్ధిలో వెనుకబడి ఉన్న వార్డులకే నిధులు కేటాయించాలని బీఎస్పీ పార్టీ పక్షాన కోరారు.

# పెట్రోల్,డీజిల్ ధరలు తగ్గించాలి

**కోహెడ లోసిపిఐ మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన**
**సిపిఐ మండల కార్యదర్శి: వేల్పుల శ్రీనివాస్**

**వాస్తవం : సిద్దిపేట ప్రతినిధి**



భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కోహెడ మండల సమితి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని సీపీఐ కోహెడ మండల కేంద్రంలో ఆటోను తాళ్లతో లాగుతూ నిరసన తెలియజేశారు. ఈకార్యక్రమం లో సిపిఐ మండల కార్యదర్శి వేల్పుల శ్రీనివాస్,సిపిఐ సహాయక కార్యదర్శి బోనగిరి శంకర్ సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ముంజ గోపి సిపిఐ మాజీ సర్పంచ్ తాళ్లపల్లి ఎల్లయ్య గౌడ్ సిపిఐ వివిధ గ్రామాల కార్యదర్శి లు కందుకూరి లింగయ్య బండారి లక్ష్మణ్ వేల్పుల మల్లయ్య సల్ల సత్తిరెడ్డి మొటం సురేష్ సీనియర్ నాయకులు ఆకుల నరసయ్య సంకే కనకయ్య సేపూరి వెంకటయ్య ఏ ఐ ఎస్ ఎఫ్ సిద్దిపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్యాల శేఖర్ కందుకూరి అంతయ్య తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి జిల్లా టీఎన్జీవో అధ్యక్షునికి ఘన సన్మానం

**వాస్తవం : పెద్దపల్లి**



పెద్దపల్లి జిల్లా టీఎన్జీవో అధ్యక్షునిగా నాలుగోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన బొంకురి శంకర్, ప్రధాన కార్యదర్శి సందీప్ రెడ్డి లను ఎమ్మార్పీఎస్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు కలవల మల్లేశం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీఎన్జీవో జిల్లా అధ్యక్షునిగా నాలుగో సారి ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు వారికి అభినందనలు తెలియజేస్తూ వారు ఇంకా ఎన్నో ఉన్నత పదవులు పొందాలని అన్నారు. కార్యక్రమంలో సామాజిక రచయిత డాక్టర్ .మంద భాస్కర్ యాదవ్, రజక పట్టణ అధ్యక్షులు రామ్మూర్తి, మార్బుల్స్ అసోసియేషన్ అధ్యక్షులు కలపెల్లి రవి,బొంకురి శ్రీధర్, రాకేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ధరల పెంపుతో పంట సాగుకు రైతుకు భారం

**చందుర్తి మాజీ ఎంపీపీ, రైతు సంక్షేమ సంఘం అధ్యక్షులు చిలుక పెంటయ్య**

**వాస్తవం : చందుర్తి**



దేశంలోని ఐదు రాష్ట్రాల ఎన్నికలు పూర్తికాగానే కేంద్ర ప్రభుత్వం డీజిల్,పెట్రోలు, వంట గ్యాస్ ధరలు పెంపుతో పంటలు సాగు చేయాలంటే రైతుకు భారంగామారుతుందని చందుర్తి మాజీ ఎంపీపీ,రైతు సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు చిలుక పెంటయ్య ఆవేదన వ్యక్తం చేశారు.పంటసాగుకు భూమి దున్నేందుకు గ తంలో కన్నా పెట్రో, డీజిల్ ధరలు పెరిగాయని,కాంప్లెక్స్,యూరియా ధరలు పెరిగే అవకాశం ఉండగా రైతులు సాగు చేసేందుకు భయంలో ఉన్నారని,ప్రభుత్వం తక్షణం ఆలోచించి పంట సాగు కు రైతుకు భారం కాకుండా చర్యలు చేపట్టాలని కోరారు.డీజిల్, పెట్రోలు,వంట గ్యాస్ ధరలు పెంచడం వలన సామా న్య ప్రజలతోపాటు హోటల్లు, చిన్న చిన్న వ్యాపారులపై పెను భారం పడుతున్నదని అన్నారు.కేంద్ర ప్రభుత్వం ధరలు నియంత్రణ చర్యలు చేపట్టాలని కోరారు.

**పోగొట్టుకున్న సెల్ ఫోన్ బాధితునికి**

## అప్పగించిన ఎస్సై శేఖర్ రెడ్డి




**శంకరపట్నం : వాస్తవం**

శంకరపట్నం మండలం కేశవపట్నం పోలీస్ స్టేషన్ లో సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసిన మొబైల్ ఫోన్ ను సంబంధిత బాధితునికి కేశవపట్నం ఎస్సై కట్కూరి శేఖర్ రెడ్డి అందించారు. వివరాల్లోకి వెళితే కొండపలకల గ్రామానికి చెందిన భాషవేణి సంతోష్ అనే యువకుని మొబైల్ గత కొన్ని రోజుల క్రితం మొబైల్ ఫోన్ తప్పిపోయిందని కేశవపట్నం పోలీస్ స్టేషన్ ను సంప్రదించగా సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసి ఫోన్ ను గుర్తించారు. అనంతరం స్వాధీనం చేసుకున్న మొబైల్ ఫోన్ ను బాధితుడికి ఎస్సై అందజేశారు. బాధితుడు సంతోష్ ఎస్సై శేఖర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపాడు.

## మద్దూరు గోడౌన్లను తనిఖీ చేసిన పోలీసులు

**వాస్తవం : మద్దూరు**



మద్దూర్‌లోని గోడౌన్లను చెర్యా ల ఇంచార్జి సీఐ వాసుదేవరా వు,మద్దూర్ ఎస్ఐ అసిఫ్ ఆక స్మికంగాసందర్శించా రు. ధాన్యం కొనుగోలు, నిల్వలు, లారీల రవాణా సక్రమంగా జరుగు తున్నాయా అని కూలీలు, సిబ్బందిని అడిగి తెలుసుకు న్నా రు.గోడౌన్ వద్ద లారీల నుండి ధాన్యం బస్తాలు దించుతున్న దృశ్యాన్ని పరిశీలించిన అధికారులు, ధాన్యం తరలింపులో ఎ దురవుతున్న సమస్యలను ఆరా తీశారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని,అక్రమ నిల్వలు,దళా రుల బెడద లేకుండా పారదర్శకంగా కొనుగోళ్లు జరపాలని సిబ్బందికి సూచించారు. లారీల కొరత, హమాలీల సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు.ధాన్యం కొను గోలు కేంద్రాల్లో అవకతవకలు జరిగితే కఠిన చర్యలు తీసు కుంటామని సీఐ వాసుదేవరావు హెచ్చరించారు.

# ఎఫ్ టిఎల్ బఫర్ జోన్ పేరిట అక్రమంగా ఇసుక తవ్వకాలు

**ఇసుక తవ్వకాలకు జిల్లాలోని ప్రభుత్వ పెద్దల హస్తం ఉందని రైతులు గ్రామస్తుల ఆరోపణ**

**వాస్తవం : చిగురుమామిడి**

ఎఫ్ టిఎల్ బఫర్ జోన్ పేరిట ఇసుక తవ్వకాలు జరపడం చట్ట విరుద్ధమని రామంచ గ్రామస్తులు శనివారం గ్రామ శివారు వాగులో ఇసుక తవ్వకాలు ఆపాలని పెద్దఎత్తున నిరసన తెలియజేశారు.ఇక వివరాల్లోకి వెళితే తమ గ్రామ పరిధిలోని వాగులో అనుమతులు లేకుండా పెద్ద ఎత్తున ఇసుక తవ్వకాలు జరిపే ఇటాచి ప్రోక్లెన్లు,ఇసుక తరలించడానికి టిప్పర్ లారీలను మోహరించి ఇసుక తవ్వకాలు జరుపుతుందండం అక్రమమని గ్రామ సర్పంచ్ ఒంటెల కిషన్ రెడ్డి,గ్రామస్తులు ఘటనా స్థలానికి చేరుకుని ఆందోళన చేసి ఇసుక తవ్వకాలు తాత్కాలికంగా నిలిపివేయించారు.అయితే కరీంనగర్ లోయర్ మానేర్ డ్యామ్ ఎఫ్ టిఎల్ పేరిట గత ఐదారు నెలలుగా ప్రణాళికలు చేస్తున్నారని ఇది తిమ్మాపూర్ రేణిగుంట బిడ్జి దగ్గరగా ప్రారంభించి దాని పరిధి దాటి చిగురుమామిడి మండలం రామంచ గ్రామ పరిధిలోకి చొచ్చుకొని ఇప్పటికే దాదాపు వంద మీటర్ల వరకు వచ్చారని గ్రామస్తులు తెలిపారు.గతంలో కూడా ఇలాగే వచ్చి గ్రామ పరిధిలోని వాగులో ఇలాగే ఇసుక తవ్వకాలు జరిపి తమ గ్రామ వాగులోని ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని గ్రామస్తులు,సమీప రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్ని సార్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా స్పందించడం లేదని ఘటనా స్థలానికి పరిశీలించడానికి వచ్చిన అధికారులను అడిగితే ఇది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పైలెట్ ప్రాజెక్టు అని అంటు మాట దాటవేస్తున్నారని అన్నారు.ఈ ఎఫ్ టిఎల్ పేరిట ఇసుక తవ్వకాలు జరిపితే గ్రామ పంచాయతీ పాలక వర్గానికి కనీస సమాచారం ఇవ్వకుండా తవ్వకాలు ఎలా జరుపుతారని గ్రామ సర్పంచ్ కిషన్ రెడ్డి ప్రశ్నించారు.ఇసుక తవ్వకాలు జరుపుతూ వాగులోని ఇసుక తరలించడం ద్వారా వాగు సమీపాన ఉన్న వ్యవసాయ బావులలో భూగర్భజలాలు అడుగంటి పోయి తమ పంటలకు సాగు నీరు అందక పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గత నాలుగైదు రోజులుగా రామంచ వాగు శివారు పరిధిలోకి చొచ్చుకొని వచ్చి ఇసుక తవ్వకాలను పెద్ద ఎత్తున చేస్తున్నారని గ్రామస్తులు వాగు వద్దకు వెళ్లగా దాదాపు 8 ఇటాచీ ప్రోక్లైన్లు 10 టిప్పర్ లారీలు ఉన్నాయని ఇసుక తవ్వకాలు చేపట్టిన గుత్తేదారు పేరు అడిగితే అధికారులు మొహం చాటేశారని రైతులు తెలిపారు.ఈ సమాచారాన్ని చిగురుమామిడి తహశీల్దార్ ఎం రమేష్ కు తెలుపగా వెంటనే అక్కడికి చేరుకుని పరిశీలిస్తుండగా జిల్లాకు చెందిన ఓ ప్రభుత్వ పెద్ద ఫోన్ రావడంతో వారి సూచన మేరకు తహశీల్దార్ ఎం రమేష్ హుస్నాబాద్ లో ఓ సమావేశానికి హాజరయ్యే పని ఉందని అక్కడి నుంచి వెళ్లిపోయారని గ్రామ సర్పంచ్,గ్రామస్తులు తెలిపారు.ఈ లెక్కన చూస్తే జిల్లాకు చెందిన ప్రభుత్వ పెద్దల హస్తం ఉందని గ్రామ ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు.ఇసుక తవ్వకాలు చేయకుండా గ్రామస్తులు అడ్డుకున్నారనే సమాచారం తెలియగానే కరీంనగర్ ఇరిగేషన్ ఇంజనీర్ సదయ్యతో పాటు సంబధిత అధికారులు,తిమ్మాపూరు సిఐ బిళ్ళ కోటేశ్వర్, చిగురుమామిడి ఎస్ఐ పృథ్వీధర్ గౌడ్,పోలీసు సిబ్బంది అక్కడికి చేరుకున్నారు.ఈ విషయంపై ఇరిగేషన్ ఇంజనీర్ సదయ్యను ఆరా తీయగ ఇది రాష్ట్ర ప్రభుత్వ పైలెట్ ప్రాజెక్టు అని ప్రభుత్వం ఎఫ్ టిఎల్ టెండరు ద్వారా గుత్తేదారులతో బఫర్ జోన్ పరిధిలో ఇసుక తవ్వకాలు చే





పడుతుందని తెలిపారు.కానీ రామంచ గ్రామ పంచాయతీ శివారు పరిధిలోకి చొచ్చుకొని వచ్చిన దానిగురించి వివరణ కోరగా ఈ సమస్యప్రభుత్వం,ఉన్నదాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఇదిలా ఉండగా గ్రామ సర్పంచ్ కిషన్ రెడ్డి గ్రామస్తులు తమ గ్రామ వాగులోని ఇసుకను అక్రమంగా తరలిస్తే గ్రామస్తులదరం ఏకతాటిపైకి వచ్చి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామన్నారు.తమ గ్రామ వాగు శివారు ప్రాంతంలో ఇసుక తవ్వకాలు పూర్తిగా ఆపివేయాలని డిమాండ్ చేశారు.ఇసుక తరలింపు తవ్వకాలు జరిపే యంత్రాలు ఇక్కడినుండి తరలించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ ,గ్రామస్తులు రైతులు ఇసుక తవ్వకాలు ఆపాలంటూ సంతకాల సేకరణ చేసి ఇరిగేషన్ ఇంజనీర్ సదయ్యకు వినతి పత్రం అందజేశారు.

---

## నారాయణపూర్‌లో ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ



**వాస్తవం : గంగాధర**

నారాయణపూర్ గ్రామంలో ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని శనివారం ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సేవా కార్యక్రమాన్ని తాజా మాజీ సర్పంచ్ ఎండి. నజీర్ హుస్సేన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉపాధి పనులకు వచ్చే కూలీలు వడదెబ్బకు గురికాకుండా ఉండేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో గర్వాందుల పర్శరాము గౌడ్, బాబు గంగా లక్ష్మణ్ గౌడ్, సుంకే ప్రేమ్ సాగర్, ఎండి. ఫరూక్ తదితరులు పాల్గొని కూలీలకు మజ్జిగ ప్యాకెట్లను అందజేశారు. ఎండల్లో కూలీల దాహం తీర్చేందుకు చేపట్టిన ఈ కార్యక్రమంపై గ్రామస్తులు, ఉపాధి హామీ కూలీలు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.






## గ్రామాల్లో కురుమల కమ్యూనిటీ హాలుకు కృషి




**వాస్తవం : అందోల్**

గ్రామ గ్రామాల్లో కురుమల కమ్యూనిటీ హాల్ గురించి ప్రతి ఒక్క కురుమ సంఘం సభ్యులు కృషి చేయాలని కురుమ సంఘం జిల్లా నాయకులు నవాబు గారి భూమయ్య అన్నారు.ఆందోల్ మండలం కుర్మ సంఘం , గొర్రెల పెంపకదారుల సంఘాల ఆధ్వర్యంలో మండల కార్యవర్గ సమావేశం అందోల్ మండల పరిధిలోని సంగుపేట్ గ్రామంలో జరిగింది. దీనికి ఆయన హాజరై మాట్లాడారు. అలాగే ఈ సమావేశంలో పలు అంశాల గురించి చర్చించారు. గ్రామలలో కురుమల కమిటీ హాల్ నిర్మాణం గురించి,,,ఆందోల్ మండలంలో మండల కురుమల కమిటీ హాల్ నిర్మాణం గురించి , గొర్రెలు , మేకల కు 3 నెలలకు ఒకసారి నట్టల మందులు, ఇన్సూరెన్స్ కల్పించుట , రొండో విడత గొర్రెల పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో ఉమ్మడి మెదక్ జిల్లా డైరెక్టర్ నవాబు గారి భూమయ్య , అందోల్ మండలం కురుమ సంఘం అధ్యక్షులు గడ్డమీది విట్టల్, కురుమ సంఘం మండల మాజీ అధ్యక్షులు బి.సంగమేశ్వర్ , మండల కురుమ సంఘం యూత్ ప్రెసిడెంట్ గొరిల్లా రమేష్. ఉపాధ్యక్షులు డి రవిరాజ్, ప్రధాన కార్యదర్శి బాల మల్లేష్ సహ కార్యదర్శి డి అశోక్ ,కోశాధికారి శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు ప్రవీణ్ , పి మల్లేశం , అశోక్ గ్రామ అధ్యక్షులు బి. శివశంకర్,బి మల్లేష్,యూ యాదయ్య, పత్తి వీరేశం, నారాయణ పాల్గొన్నారు.

### మోత్కూర్ మున్సిపాలిటీలోని

# కొత్త బస్టాండ్‌లో అకస్మాత్తుగా తనిఖీ

యాదాద్రి భువనగిరి జిల్లా

వాస్తవం : మోత్కూర్





మోత్కూర్ మున్సిపాలిటీలోని కొత్త బస్టాండ్‌లో అకస్మాత్తుగా తనిఖీ నిర్వహించిన చైర్పర్సన్ గడ్డం స్వప్న సోమా నర్సయ్య. మున్సిపల్ కమిషనర్. బస్టాండ్‌లో కనీస వసతులు లేవని చైర్మన్ దృష్టికి తీసుకుపోగా అకస్మాత్తుగా తనిఖీ నిర్వహించి బస్టాండ్ లో ఉన్నటువంటి హోటల్ షాపులను తనిఖీ చేయగా అందులో కొన్ని పదార్థాలు అసౌకర్యంగా కనిపించడంతో కొన్ని బిస్కెట్ ప్యాకెట్స్ చిప్స్ ప్యాకెట్స్ పై ఎలాంటి తేదీలు నిర్వహించ పోవడంతో స్పందించిన కమిషనర్ ఆర్ టి సి ఆర్ ఎం నల్గొండ గారికి ఫోన్ చేసి తక్షణమే వసతులు సమకూర్చుకోవాలని లేనియెడల బస్ స్టాప్ లో ఉన్నటువంటి షాపులు హోటల్ ను సీజ్ చేస్తామని హెచ్చరించారు..15 రోజుల్లో హోటల్ షాపులు ప్రజలకు అందుబాటులో కంట్రోలర్ మరియు టీఏ అధికారులను రోజు ఉండే విధంగా చూసి అలానే మంచినీటి సౌకర్యం బాత్రూములు నీటుగా ఉండాలని లేనియెడల అన్ని షాపులతో సీజ్ చేస్తామని హెచ్చరించారు.

### నీట్ ప్రశ్నపత్రం లీకేజీపై సమగ్ర విచారణ జరిపి

# బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

వాస్తవం : మోత్కూర్



నీట్ ప్రశ్నపత్రాల లీకేజిపై కేంద్ర ప్రభుత్వం సమగ్ర వి చారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శిగుండు వెంకటనర్సు ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. గురువారం రోజున మోత్కూర్‌లోపత్రికాప్రతినిధులతోమాట్లాడుతూ... దేశవ్యాప్తంగావైద్యవిద్యలో ప్రవేశాల కోసం నిర్వహించే ( నేషనల్ ఎలిజిబిలిటీ ఎంట్రెన్స్ టెస్ట్)పరీక్షలో వరుసగా జరుగుతున్న అవకతవకలు విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నర్థకంగా మారుస్తున్నాయని, ప్రతి సంవత్సరం లక్షలాది మందివిద్యార్థులు వారి తల్లితండ్రులు శ్రమ ఖర్చులతో ఈ పరీక్షకు సిద్ధమవుతుంటే ప్రశ్నపత్రాల లీకేజీలు మాస్ కాపీంగ్ మార్కుల మానిప్యులేషన్ వంటి ఘటనలు విద్యా వ్యవస్థపై నమ్మకాన్ని దెబ్బతీస్తున్నాయని అ న్నారు. ప్రధాని మోడీ అవలంభిస్తున్న విధానాలువిద్యను కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి నెట్టివేయడం వల్లే,ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలహీనపడి అవినీతి పెరుగుతుందని అన్నారు. విద్యార్థుల ప్రతిభకు న్యాయం జరగాలంటే పరీక్ష నిర్వహణలో సంపూర్ణంగా పారదర్శకత ఉండా లని,కేంద్రప్రభుత్వం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్ టీ ఏ)ను వెంటనే సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా విస్తరించిన కోచింగ్ మాఫియా వల్ల పేద మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నర్థకంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్రప్రభు త్వం తక్షణమే స్పందించి సుప్రీంకోర్ట్ పర్యవేక్షణలో గా ని,స్వాతంత్ర న్యాయ విచారణ కమిషన్ తోగాని సమగ్ర దర్యాప్తు జరిపించి బాధ్యులైన దోషులను కఠినంగా శిక్షించాలని కోరారు.

# అమావాస్య సందర్భంగా స్వర్ణకారుల సంఘం సమావేశం

వాస్తవం : మోత్కూర్



ఈరోజు అమావాస్య సందర్భంగా మండల స్వర్ణకార సంఘం సమావేశమును స్థానిక యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. మండల అధ్య క్షులు ఏ వెంకటాచారి అధ్యక్షత వహించగా ప్రధాన కార్యదర్శి జయప్రసాద్ ఎజెండాను ప్రవేశపెట్టి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ పెరుగు తున్న బంగారు రేట్లు హెచ్చుతగ్గులు పచ్చిమాసియా దే శాల యుద్ధ ప్రభావాలు ఆందోళకరంగా ఇబ్బందుల ను కలిగిస్తున్నట్లు, ప్రభుత్వం దీనిని పరిహార దిశలో ప్ర త్యామ్నాయ మార్గాలని ఏర్పాటు చేయాలని, స్వర్ణకార వృత్తిదారులకు గిరాకులు లేక కుటుంబం నడవని పరి స్థితి ఏర్పడుతుంది ఒకవైపు పెరుగుతున్న బంగారం రేట్లు మరోవైపు దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఒక సంవ త్సరం పాటు బంగారం కొనుగోలు చేయవద్దని ఇచ్చిన స్టేట్మెంట్ 20 నుంచి 30% కొనుగోళ్ళు తగ్గించి వేసిన ట్లు తద్వారా ఆభరణాలు చేయించుకునే వారి సంఖ్య కూడా తగ్గిపోవడం. కార్పొరేట్ల స్థాయిలో కులవృత్తిదారులు పెట్టుబడి లేక చిన్న దుకాణాలతో సతమతమవుతు ఉన్నటువంటి పరిస్థితి. కావున కేంద్ర ప్రభుత్వం దీనికి ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలని కోరారు. స్వర్ణకారులకు ప్రత్యేకంగా ఒక కార్పొరేషన్ ని ఏర్పాటు చేసి తద్వారా ఆర్థికంగా చేయూతనిస్తూ 50 సంవత్సరాల నిండిన వారికి ఐదు వేల పెన్షన్ ఇస్తూ ఒక నియోజకవర్గస్థాయిలో 10 ఎకరాల స్థలంలో స్వర్ణకార వృత్తిదారులకు మార్కెట్ ని ఏర్పాటు చేస్తూ కులవృత్తిని కాపాడాలని అధ్యక్షులు కోరారు. ఈ సమావేశంలో మండల ఉపాధ్యక్షులు కొల్లోజు నరేందర్, బోగోజు నరసింహా చారి, సజ్జనం నాగభూషణం పూర్ణాచారి సజ్జనం మనోహర్,సురేష్ కోశాధికారి మోత్కూరు జగన్, కార్యదర్శులు ఆంజనేయులు బ్రహ్మచారి, బ్రహ్మం చేపూరి అనిల్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

### చెరువులో పూడికతీత ద్వారా వచ్చిన మట్టిని

# రైతులు వినియోగించుకోండి



వాస్తవం : మద్దూరు

మద్దూరు మండలం రేబర్తి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను ఎంపీడీఓ రామ్మోహన్ శనివారం పరిశీలించారు. రవి కుంట చెరువులో పూడికతీత ద్వారా వచ్చిన మట్టిని రైతుల పొలాలకు తరలిస్తున్న పనులను ఆయన స్వయంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏపీఓ మంజుల రైతులతో మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల తోటలు పెంచుకునేందుకు లభించే లబ్ధిని వివరించారు. ఈ పథకం కింద తోటల పెంపకానికి కూలీల ఖర్చు, మొక్కలు, ఎరువులకు ఆర్థిక సాయం అందుతుందని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఉపాధి హామీ పనులు చేసిన కూలీలకు ఈ నెల 8వరకు వేతనాలు మంజూరైనట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ ఐలయ్య, మేట్లు,కూలీలు పాల్గొన్నారు.


### కుందారపు లక్ష్మీనారాయణకి

# ఘన సన్మానం



వాస్తవం : ఎల్లారెడ్డిపేట

జన గణన కార్యక్రమం నిర్వహిస్తుండగా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి డీఆర్ డిఓ,జిల్లా పరిషత్ ఇంఛార్జి డిప్యూటీ సీఈఓ కుందారపు లక్ష్మీనారాయణ శనివారం పరిశీలనకు రాగాఘనంగా సన్మానించారు. ఎల్లారెడ్డిపేట ఎంపీడీవో సత్తయ్య, కార్యాలయ అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులులక్ష్మీనారాయణనిమర్యాదపూర్వకంగా పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సత్తయ్య మాట్లాడుతూ..జిల్లా అభివృద్ధి బాటలో అధికారులు ముందుండి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. జన గణన కార్యక్రమంలో ఇంటికి వచ్చే ఇన్యూమరేటర్ లకు సహకరిస్తూ వివరాలు అందించాలని ప్రజలను కోరారు.

# జైపూర్‌లో సర్పంచ్‌లు,కార్యదర్శులతో ఎంపీడీఓ సమీక్ష

ప్రభుత్వ పథకాల అమలుపై దిశానిర్దేశం

వాస్తవం : జైపూర్



గౌరవ జిల్లా కలెక్టర్,మంచిర్యాల ఆదేశాల మేరకు ఈరోజు జైపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఎంపీడీఓ శ్రీ జి.సత్యనారాయణ ఆధ్వర్యంలో మండల స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి మండలంలోని సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ సత్యనారాయణ మాట్లాడుతూ,ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేసి ఈ నెలాఖరులోగా పూర్తి చేసి,రాష్ట్ర అవతరణ దినోత్సవం నాటికి లబ్ధిదారులకు గృహప్రవేశాలు చేయించాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా గ్రామాల్లో తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలని, ఏవైనా సమస్యలుంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సర్పంచ్‌లు,మండల అధికారులు,కార్యదర్శులు సమన్వయంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. అర్హులైన లబ్ధిదారులను గుర్తించి ఎన్ఎఫ్‌బీఎస్ పథకం కింద ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, చేయూత పెన్షన్లలో బోగస్ లబ్ధిదారులు ఉంటే గుర్తించి మండల కార్యాలయంలో నివేదించాలని తెలిపారు.ఉపాధి హామీ పనులు జరిగే చోట మౌలిక వసతులు కల్పించి,అధిక సంఖ్యలో కూలీలు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని, మంజూరైన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.ప్రతి ఒక్కరూ రెడ్ క్రాస్ సొసైటీలో సభ్యులుగా చేరాలని కోరారు. గ్రామాల్లో పారిశుధ్య పనులు నిరంతరం కొనసాగించాలని, ప్లాస్టిక్ వ్యర్థాలు లేకుండా చూసి, ప్లాస్టిక్ నిషేధంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.ఈ సమావేశంలో డీఈ మిషన్ భగీరథ శ్రీ ఏ.విద్యాసాగర్,ఎంపీఓ శ్రీ శ్రీపతి బాపూరావు, ఏఈ హౌసింగ్ కాంక్ష,ఏపీఓ బి.బాలయ్యతో పాటు మండలంలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# నృత్య కళా నివేతిక్ సంస్థ వార్షికోత్సవ సంబరాలు

వాస్తవం : వేములవాడ



వేములవాడ పట్టణంలోని నృత్య కళా నివేతికన్ సేవా సంస్థ ప్రధాన కార్యాలయంలో శనివారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో 37వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఉద్యమ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళా తపస్వి యెల్ల పోశెట్టి-సరిత దంపతుల 37వ వివాహ వార్షికోత్సవంలో స్నేహ బృందం ఆర్కెస్ట్రా కల్చరల్ అకాడమీ కళా సంస్థ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముందు శ్రీ భీమేశ్వర స్వామి ఆలయ సన్నిధిలో ప్రత్యేక పూజలు చేసి కోడెమొక్కు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా కళా తపస్వి యెల్ల పోశెట్టి మాట్లాడుతూ ...ఆరుగురు కళాకారులతో 16-2-1989 న స్నేహ బృందం ఆర్కెస్ట్రా కల్చర్ అకాడమీ కళా సంస్థను స్థాపించి మూడు నెలలకువేసవి కాలంలో ఉచిత నృత్య శిక్షణ తరగతులు నిర్వహించి అందులో శిక్షణ పొందిన కళాకారులు, కళాకారిణిలు జిల్లా, రాష్ట్ర, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పాల్గొని వారు కళా ప్రదర్శనలు ఇవ్వడం సంతోషకరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు,ఉద్యమ కళాకారుల,కళాకారులు,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాలను సందర్శించిన బిజెపి నాయకులు

వాస్తవం : వేములవాడ



వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లి గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని రూరల్ బిజెపి అధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులతో కలిసి సందర్శించి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...యాసంగి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి నెల రోజులు అవుతున్నప్పటికీ వడ్ల కొనుగోలులో జరుగుతున్న జాప్యం, కాంట వేసే సమయంలో రెండున్నర కిలోలు తరుగు తీయడం వల్ల రైతుల నష్టపోతున్నారని తరుగు లేకుండా వడ్లు కొనుగోలు చేయాలన్నారు. లారీలకు బస్తాకు రెండు రూపాయలు అదనంగా రైతు వద్ద నుంచి తీసుకుంటున్నారు.మిల్లర్లు తరుగును తీయడం వల్ల రైతు తీవ్రంగా నష్టపోతున్నాడని సంబంధిత అధికారులు తక్షణమే స్పందించాలని కోరారు గత ఎలక్షన్లో స్థానిక ఎమ్మెల్యే ఇచ్చిన వాగ్దానం ప్రకారం తరుగు లేకుండా వడ్లను కొనుగోలు చేసి రైతుకు న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తోట శేఖర్ కార్యదర్శి గుమ్మడి శ్రీనివాస్ బూత్ అధ్యక్షులు మారం రాజేందర్ ఆది జలంధర్ నల్ల వెంకటరెడ్డి సాగర్ల నరేష్ గోపు రమేష్ సుంక దివాకర్ బిజెపి నాయకులు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో 3వశనివారం మియాపూర్‌లో అన్నదాన కార్యక్రమం

వాస్తవం : శేర్లింగంపల్లి



అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, ప్రజా నాయకులు అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో 3వ శనివారం మియాపూర్‌లో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ పి టీమ్ సభ్యులు సేవాభావంతో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.పేద మరియు అవసరత ఉన్న ప్రజలకు అన్నదానం చేయడం ఎంతో ఆనందంగా ఉందని అన్న దానం మహాదానం అని అట్టేపల్లి రామప్రభు తెలిపారు. సమాజ సేవలో భాగంగా ఇటువంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏ ఆర్ పి టీమ్ సభ్యులు, ట్రస్ట్ ప్రతినిధులు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

జైపూర్‌లో కాంగ్రెస్ శ్రేణుల

# ఆత్మీయ సమ్మేళనం

మండల అధ్యక్షులు విశ్వంబర్ రెడ్డికి ఘన సన్మానం



వాస్తవం : జైపూర్

మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల మధ్య సమన్వయం వెల్లివిరిసింది.జైపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ విశ్వంబర్ రెడ్డిని బీమారం మండల కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి శ్రీ మహంకాళి శ్రీనివాస్ గారు శాలువాతో సత్కరించి ఆత్మీయ అభినందనలు తెలియజేశారు.స్థానికంగా ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ వేముల రవి గౌడ్,ఎల్కంటి సర్పంచ్ గూడెల్లి శ్రీనివాస్ రెడ్డి మున్నుబాయ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇరు మండలాల నాయకులు పార్టీ బలోపేతం,రాబోయే ప్రజా సంఘ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై విస్తృతంగా చర్చించినట్లు తెలిసింది.గ్రామస్థాయి నుండి పార్టీని పటిష్టపరచాలని, నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ ఆత్మీయ సమ్మేళనం కార్యకర్తల్లో నూతనోత్సాహాన్ని నింపింది.

వరి కొనుగోలు కేంద్రాల

# పనితీరుపై సమీక్ష

ధాన్యం కొనుగోళ్లలో జాప్యం లేకుండా చూడాలి

చైర్‌పర్సన్ తిర్మల సమ్మయ్య



వాస్తవం : కాటారం

కాటారం మండల వ్యవసాయ మార్కెట్ కమిటీలో వరి కొనుగోలు కేంద్రాల పనితీరుపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్పర్సన్ పంతకాని తిర్మల సమ్మయ్య మాట్లాడుతూ- రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో నిల్వ లేకుండా వెంటనే మిల్లులకు తరలించాలని ప్యాక్స్ ఇన్‌చార్జీలకు సూచించారు. ధాన్యాన్ని ప్యాడీ క్లీనర్లతో శుభ్రపరచి,తగిన మాయిశ్చర్ స్థాయికి ఆరబెట్టి తీసుకురావాలని రైతులకు సూచించారు.రైతులకు ప్రభుత్వ మద్దతు ధర పూర్తిగా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.గన్నీ బ్యాగుల కొరత లేకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని,కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి జాడి బాబూరావు, మండల వ్యవసాయ అధికారి పూర్ణిమ,ఏఈఓలు మౌనిక, ఆస్మా, రాజయ్య,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మహేష్, తిరుపతి రావు,అంగోతు సుగుణ,గంట దేవదాస్,కాటారం ప్యాక్స్ సీఈఓ సతీష్ పాల్గొన్నారు.